


2లో

ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలి : కలెక్టర్ స్నేహ శబరీ




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 17 అక్టోబర్ 2025 | 16 పేజీలు




అందరితోను అచ్చిరాని కయ్యాలతో ఆగమాగం..

ఇంటా బయట ఎవరికీ వారే యమునా తీరే..

బహుముకంగా అధిష్టానాన్నే టార్గెట్ చేసిన కొండా..

రాష్ట్ర అమాత్యులను టార్గెట్ చేసిన కూతురు..

రాష్ట్ర రాజకీయాలను కుదుపేస్తున్న కొండా దంపతుల తీరు..

సంక్షోభంలో కూరుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం..

## కొండా దంపతులు
# ధీమాతో డీలా

2లో

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త : రాజకీయాలను ఆవపోసనం చేసుకున్న కొండా దంపతులు ఏం మాట్లాడినా ఏం చేసినా సంచనాలకు కేంద్ర బిందువుగా మారుతున్నారు. ప్రస్తుతం కొండా దంపతుల వైఖరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓ పెద్ద సంక్షోభం ముందు నిలిచింది. ఓఎస్ డిగా నియమించుకున్న సుమంత్ అనే వ్యక్తి చేసిన నిర్వాకం ఆయనను ప్రభుత్వం పదవి నుంచి తప్పించింది. అదే సమయంలో ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యజమానిని తుపాకీ పెట్టి పాయింట్ బ్లాంక్ లో బెదిరించారంటూ ఫిర్యాదు రావడంతో అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు.

# ఏజెన్సీ విద్యపై ఫోకస్...

జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి...

ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం..

ఏజెన్సీలో విద్య ప్రగతిపై పటిష్ట ప్రణాళిక.

డ్రాప్ అవుట్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి...

వెంకటాపురం,ప్రభాత వార్త, ఏజెన్సీ ప్రాంతంలో కుంటుపడ్డ విద్యా వ్యవస్థ పటిష్టతకు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో అఆల ఓనమాలు దిద్దాల్సిన పిల్లలు అడవి బాట పడుతున్న వైనంపై సిద్ధార్థ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల విద్యా పురోగతి, ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు.



2లో

## మరణం వెనుక
# మతలబేంటి..?

కార్మికుడి మృతిపై స్థానిక ఖాకీల మౌనం

సంచలనం సృష్టించిన వార్త కథనం

మృతి వెనుక అనుమానాలెన్నో

నెక్కొండలో మరణం.. ఒరిస్సాలో కేసు

స్థానిక పోలీసుల మౌనంపై అనుమానాలు

ప్రజాప్రతినిధికి సహకరించినట్లు ఆరోపణలు

స్పెషల్ బ్రాంచ్ విచారణతో వెలుగుచూడనున్న వాస్తవాలు

2లో

నెక్కొండ, ప్రభాతవార్త : రెడ్లవాడ శివారులోని ఓ క్వారీలో ఇటీవల జరిగిన ఓ వ్యక్తి మృతి మిస్టరీగా మారింది. చంపారా? చనిపోయాడా? శీర్షికన గురువారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. కార్మికుడి మృతిపై సమగ్ర విచారణకు పోలీసు నిఘా వర్గాలు రంగంలోకి దిగడంతో క్వారీ యాజమాన్యానికి సహకరించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కాగా నెక్కొండలో కార్మికుడు మృతి చెందగా ఒరిస్సాలోని చిత్రకొండ పోలీసు స్టేషన్లో కేసు నమోదు కావడంతో స్థానిక పోలీసుల సహకారంపై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఓ ప్రజాప్రతినిధికి చెందిన క్వారీలో ఈనెల 11న జరిగిన వ్యక్తి మరణం సహజ మరణమైతే ఇంత రాద్ధాంతం అవసరం లేదు.



# ధీమాతో డీలాపడిన కొండా దంపతులు

## అందరితోను అచ్చిరాని కయ్యాలతో ఆగమాగం..
## ఇంటా బయట ఎవరికీ వారే యమునా తీరే..
## బహుముకంగా అధిష్టానాన్నే టార్గెట్ చేసిన కొండా..
## రాష్ట్ర ఆమాత్యులను టార్గెట్ చేసిన కూతురు..
## రాష్ట్ర రాజకీయాలను కుదుపేస్తున్న కొండా దంపతుల తీరు..
## సంక్షోభంలో కూరుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం..

**వరంగల్ బ్యూరో అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

రాజకీయాలను ఆవపోసణం చేసుకున్న కొండా దంపతులు ఏం మాట్లాడినా ఏం చేసినా సంచనాలకు కేంద్ర బిందువుగా మారుతున్నారు. ప్రస్తుతం కొండా దంపతుల వైఖరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓ పెద్ద సంక్షోభం ముందు నిలిచింది. ఓఎస్ డిగా నియమించుకున్న సుమంత్ అనే వ్యక్తి చేసిన నిర్వాకం ఆయనను ప్రభుత్వం పదవి నుంచి తప్పించింది. అదే సమయంలో ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యజమానిని తుపాకీ పెట్టి పాయింట్ బ్లాంక్ లో బెదిరించారంటూ ఫిర్యాదు రావడంతో అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఆ సుమంత్ నే కొండా సురేఖ స్వయంగా రక్షించి తనతో పాటు కారులో తీసుకెళ్లడం ప్రభుత్వానికి పోలీస్ శాఖకు సవాలుగా మారింది. కొండా దంపతుల కుమార్తె సీఎంతో పాటు పలువురు మంత్రులు తన తల్లిదండ్రుల పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించడం ఇంతదూరం వచ్చిన ఈ వివాదం ఇంతటితో ఆగే అవకాశం కనిపించడంలేదు. అసలేం జరుగుతోందిగత కొన్ని నెలలుగా కొండా సురేఖ వ్యవహారం కోరి తెచ్చుకున్న వివాదస్పదంగా కనిపిస్తుంది. ఆమె వద్ద ప్రైవేటు ఓఎస్డీగా పని చేసిన సుమంత్ మంత్రి శాఖలతో సంబంధం ఉన్న వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి బలవంతంగా వసూళ్లు, డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తుపాకీతో బెదిరించినట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. నాగార్జున సమంత, కేటీఆర్ పై మాట్లాడిన మాటలు రాష్ట్ర స్థాయిలో మంటలు రేపగా ఓరుగల్లు



జిల్లా ప్రజా ప్రతినిధులు రేవూరి, కడియం, బస్వరాజు వీరిపై చేసిన విమర్శలు జిల్లా స్థాయిలో ప్రకంపణలు సృష్టించాయి. తాజాగా సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి టెండర్ల విషయంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పంచాయితీ హస్తినకు చేరుకుంది. ఇంటిపార్టీ లాంటి సమస్యలను గోప్యంగా పరిష్కరించుకునే అవకాశాలను కాదని అనవసర వివాదాలు కోరి తెచ్చుకుని విమర్శలకు కేరాఫ్ గా నిలస్తున్నారు. ఎందుకింత ధీమారాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తమపై కుట్ర చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేసి మంత్రి వర్గంలో ఉండగలరా ఉంచుతారా అనే చర్చలు పార్టీ శ్రేణుల్లో రాజకీయ విశ్లేషకుల్లో వినిపిస్తున్నాయి. మంత్రిపై సీఎం విశ్వాసం కోల్పోయినా ఆ మంత్రి సీఎంపై నమ్మకం కోల్పోయినా మంత్రి వర్గంలో ఉండలేరు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడం లేదా ఆమెనే రాజీనామా చేయడం జరగడం ఖాయంగా కనిపిస్తోందని వార్తలు సామాజిక మద్యమంలో చక్కర్లు కొడుతున్నాయి. తమను అరెస్టు చేస్తారని కొండా సురేఖ, కొండా మురళీ ఆందోళన చెందుతున్నారని ఇదే విషయాన్ని ఆయన కుమార్తె చెబుతున్నారు. అలాంటి పరిస్థితే వస్తే బయటకు తెలియనిది ఏదో పెద్ద ఘటనే జరిగిందని రాజకీయంగా ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా కొండా దంపతులు ధీమాతో పోయి రాజకీయంగా డీలా పడ్డారని సన్నిహితులు సామజిక వేత్తలు పార్టీ శ్రేణులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

---

# ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీ

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త. హన్మకొండ జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐఎంఏ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్లినిక్ లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి ( పి సి బి ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాల( క్యాపిటల్ లెటర్స్ )తో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శిం చాలన్నారు. సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు, క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్క్రిప్షన్ రాసే విధంగా ఐఎంఏ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమి చ్చారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు, అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ విషయమై అసోసియేషన్ లప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్షి ్మ, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




---



# మరణం వెనుక మతలబేంటి..?

## కార్మికుడి మృతిపై స్థానిక ఖాకీల మౌనం
## సంచలనం సృష్టించిన వార్త కథనం
## మృతి వెనుక అనుమానాలెన్నో
## నెక్కొండలో మరణం.. ఒరిస్సాలో కేసు
## స్థానిక పోలీసుల మౌనంపై అనుమానాలు
## ప్రజాప్రతినిధికి సహకరించినట్లు ఆరోపణలు
## స్పెషల్ బ్రాంచ్ విచారణతో వెలుగుచూడనున్న వాస్తవాలు

**నెక్కొండ, ప్రభాతవార్త :** రెడ్లవాడ శివారులోని ఓ క్వారీలో ఇటీవల జరిగిన ఓ వ్యక్తి మృతి మిస్టరీగా మారింది. చంపారా? చనిపోయాడా? శీర్షికన గురువారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. కార్మికుడి మృతిపై సమగ్ర విచారణకు పోలీసు నిఘా వర్గాలు రంగంలోకి దిగడంతో క్వారీ యాజమాన్యానికి సహకరించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కాగా నెక్కొండలో కార్మికుడు మృతి చెందగా ఒరిస్సాలోని చిత్రకొండ పోలీసు స్టేషన్లో కేసు నమోదు కావడంతో స్థానిక పోలీసుల సహకారంపై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఓ ప్రజాప్రతినిధికి చెందిన క్వారీలో ఈనెల 11న జరిగిన వ్యక్తి మరణం సహజ మరణమైతే ఇంత రాద్దాంతం అవసరం లేదు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని అందిస్తే సరిపోతుంది. కానీ మృతదేహాన్ని సొంత రాష్ట్రానికి తరలించి అక్కడ మృతుని సొంత ఊరికి సమీపంలో ఉన్న ఓ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేయడం వెనుక అసలు కథ దాగి ఉంది. మృతుడు సహజమరణమైతే మృతదేహం నుంచి రక్తస్రావం జరగదు. కానీ మృతదేహం నుంచి రక్తస్రావం జరుగుతోంది. దీంతో మరణం వెనుక అనేక అనుమానాలు దాగి ఉన్నాయి.

### మృతుడి సమాచారం లోకల్ అధికారులకు తెలుసా...

మృతుడి సమాచారం లోకల్ అధికారులకు సమాచారం ఉందని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారుల అండ దండలతో మృతదేహం తరలించినట్లు తెలిసింది. అనుమానస్పదంగా మృతి చెందిన స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. పోలీసులకు సమాచారం లేకుండా మృతదేహం తరలించడం పలు అనుమానాలకు దారితీస్తోంది. దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### దర్యాప్తు చేస్తున్న నిఘా విభాగం

ఈ ఘటనపై పోలీసు నిఘా విభాగం విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఎలా మరణించాడు. స్థానిక పోలీసు స్టేషన్లో సమాచారం ఇచ్చారా? లేదా? అన్న కోణంలో నిఘా వర్గాలు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం మృతుడు సహజంగా మరణించాడా? లేదా ప్రమాదవశాత్తు మరణించారా? అనే అంశాల పై పూర్తి స్థాయిలో స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

---

# ఏజెన్సీ విద్యపై ఫోకస్...

## జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి...
## వెంకటాపురం మండలంలో ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం..
## ఏజెన్సీలో విద్య ప్రగతిపై పటిష్ట ప్రణాళిక.
## డ్రాప్ అవుట్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..
## జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి...

వెంకటాపురం,ప్రభాత వార్త, ఏజెన్సీ ప్రాంతంలో కుంటుపడ్డ విద్యా వ్యవస్థ పటిష్టతకు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో అఆల ఓనమాలు దిద్దాల్సిన పిల్లలు అడవి బాట పడుతున్న వైనంపై సిద్ధార్థ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల విద్యా పురోగతి, ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో గురువారం వెంకటాపురం మండలంలో ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పీర్ల. కృష్ణ బాబుతో పాఠశాలలను సందర్శించారు. వెంకటాపురం మండల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధించే బోధన కృత్యాల అవగాహనపై ఆరా తీశారు. విద్యార్థుల సృజనాత్మకత సామర్థ్యమును ప్రశ్న రూపంలో సమాధానం రాబట్టారు. మద్యంతరంగా పాఠశాల మానేసిన పిల్లలపై ప్రత్యేక దృష్టి. జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేసి, ఒక నిర్దిష్ట ప్రణాళికతో జిల్లాలో విద్యా వ్యవస్థను బలోపేతం



చేసి, ముందుకు తీసుకువెలతామని అన్నారు. పాఠశాలల్లో, విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారి స్తామని అన్నారు. జిల్లాలో బడి మానేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. గత విద్యా సంవత్సరం పదిలో 97.4 శాతం ఉత్తీర్ణత సాధిం చామని ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తామని అన్నారు. వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల పై ప్రత్యేక దృష్టి సారిస్తా మని అన్నారు. హస్టల్స్, మోడల్ స్కూల్స్, కెజిబివి లకు గ్యాస్, గుడ్ల సరఫరా ప్రారంభమయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబు, మండల విద్యాధికారి వీవీవీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మరణం వెనుక మతలబేంటి..?

**-కార్మికుడి మృతిపై స్థానిక ఖాకీల మౌనం**

**-సంచలనం సృష్టించిన వార్త కథనం..**

**-మృతి వెనుక అనుమానాలెన్నో..**

**-నెక్కొండలో మరణం.. ఒరిస్సాలో కేసు..**

**-స్థానిక పోలీసుల మోనంపై అనుమానాలు..**

**-ప్రజాప్రతినిధికి సహకరించినట్లు ఆరోపణలు..**

**-స్పెషల్ బ్రాంచ్ విచారణతో వెలుగుచూడనున్న వాస్తవాలు**

*నెక్కొండ, ప్రభాతవార్త:*

రెడ్లవాడ శివారులోని ఓ క్వారీలో ఇటీవల జరిగిన ఓ వ్యక్తి మృతి మిస్టరీగా మారింది. చంపారా? చనిపోయాడా? శీర్షికను గురువారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. కార్మికుడి మృతిపై సమగ్ర విచారణకు పోలీసు నిఘా వర్గాలు రంగంలోకి దిగడంతో క్వారీ యాజమాన్యానికి సహకరించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కాగా నెక్కొండలో కార్మికుడు మృతి చెందగా ఒరిస్సాలోని చిత్రకొండ పోలీసు స్టేషన్లో కేసు నమోదు కావడంతో స్థానిక పోలీసుల సహకారంపై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఓ ప్రజాప్రతినిధికి చెందిన క్వారీలో ఈనెల 11న జరిగిన వ్యక్తి మరణం సహజ మరణమైతే ఇంత రాద్ధాంతం అవసరం లేదు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని అందిస్తే సరిపోతుంది. కానీ మృతదేహాన్ని సొంత రాష్ట్రానికి తరలించి అక్కడ మృతుని సొంత ఊరికి సమీపంలో ఉన్న ఓ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేయడం వెనుక అసలు కథ దాగి ఉంది. మృతుడు సహజమరణమైతే మృతదేహం నుంచి రక్తస్రావం జరగదు. కానీ మృతదేహం నుంచి రక్తస్రావం జరుగుతోంది. దీంతో మరణం వెనుక అనేక అనుమానాలు దాగి ఉన్నాయి. మృతుడి సమాచారం లోకల్ అధికారులకు తెలుసా... మృతుడి సమాచారం లోకల్ అధికారులకు సమాచారం ఉందని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారుల అండదండలతో మృతదేహం తరలించినట్లు తెలిసింది.


వార్త

16 Oct 2025 - Page 2

చంపారా? చనిపోయాడా?

గ్రానైట్ క్వారీలో ఒరిస్సా కార్మికుడు మృతి

ఘటనపై నోరుమెదపని యాజమాన్యం

గుట్టుగా మృతదేహం తరలింపు

అనుమానస్పదంగా మృతి చెందిన స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. పోలీసులకు సమాచారం లేకుండా మృతదేహం తరలించడం పలు అనుమానాలకు దారితీస్తోంది. దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు. దర్యాప్తు చేస్తున్న నిఘా విభాగం.. ఈ ఘటనపై పోలీసు నిఘా విభాగం విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఎలా మరణించాడు. స్థానిక పోలీసు స్టేషన్లో సమాచారం ఇచ్చారా? లేదా? అన్న కోణంలో నిఘా వర్గాలు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం మృతుడు సహజంగా మరణించాడా? లేదా ప్రమాదవశాత్తు మరణించారా? అనే అంశాల పై పూర్తి స్థాయిలో స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు సమాచారం.






## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

*బచ్చన్నపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఐకేపీ ఏపీఎం రవి అన్నారు. గురువారం మండలంలోని ఐకేపి ఆధ్వర్యంలో చిన్నరామన్‌చర్ల, దబ్బగుంటపల్లి, సాల్వాపూర్ , నాగిరెడ్డిపల్లి , గ్రామాలలోనూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల మహిళ గ్రూపు సంఘ సభ్యులు, గ్రామాల నాయకులతో కలిసి ప్రారంభించారు. దబ్బగుంటపల్లి సంపుర్ణ సంఘం, సిసి యాదగిరి, సిఎ బసువర్ణ, సువర్ణ, అనసుర్య, సోమలక్ష్మి, జ్యోతి, లీల. సాల్వాపూర్‌లో సిసి విజయలక్ష్మి, దీపిక సం; ఘం సభ్యులు పి.పద్మ, బి.నవనీత, ఎం.లక్ష్మి, బి.ధనలక్ష్మి, కె సోని, ఎం.రేణుక, చిన్నరామచర్ల లో వెన్నల సంఘం సిఎ బుచ్చిరాజు, సభ్యులు సంపతి కమల, పుర్మ లక్ష్మి, కాసల లావన్య, కాసల రమదేవి, యాకుబి, నాగిరెడ్డిపల్లి, అయ్యప్ప సంఘం, సిసి విజయలక్ష్మి, సభ్యులు పి.మంగ, పి.మమత, ఎస్.మల్లవ్వ, బంగారు ఎల్లవ్వ, పలు గ్రామాలలో నాయకులు రైతులు, హమాలీలు పలువురు పాల్గొన్నారు.



## ప్రభుత్వం గీతాకార్మికులకు ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాల్గవ మహాసభ మండల అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర లక్ష్మీనారాయణ, కుర్ర రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇటీవల గౌడ్‌లకు 15రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యంపాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదని, సొసైటీ టిఎఫ్‌టి గ్రామాలకు ఇవ్వాలని, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చినహామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్‌ని సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని, ఉన్న 560జివో అమలు చేయాలన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలని, తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని, నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని తెలిపారు. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించడమే కాకుండా తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకరావాలని కోరారు. ప్రతీగ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**-కల్లుగీత కార్మికసంఘం మండల నూతన కమిటీ ఎన్నిక..:**

కల్లుగీత కార్మిక సంఘం రఘునాథపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కుర్ర రాజు, ప్రధాన కార్యదర్శిగా నామాల యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బాల్నే రాజయ్య, గైని శ్రీనివాస్, బాల్నే బిక్షపతి, మల్కాపురం శ్రీకాంత్, మల్కాపురం కుమార్, గొట్టపర్తి మల్లేష్, దొమ్మాట యాకన్న, తాళ్లపల్లి భాస్కర్, ఉమ్మగొని రాజు బండమీది ఎంకన్న, మల్కాపురం వేములయ్య, పెద్దగోని రాజు, ఇల్లందుల బిక్షపతి, టిసిఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, చెరుకు అంజయ్య, చెరుకు రాములు, రంగు నరసయ్య, గోపగోని వెంకటేశ్వర్లు, కాసగాని సమ్మయ్య, మాచర్ల వేణుబాబు ఎన్నికయ్యారు.



## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...!

**ఇసుక ట్రాక్టర్ 'ఢీ' వాహనదారుడు మృతి**

*నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త*

మండలంలోని ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన మునిగలవీడు,బ్రాహ్మణకొత్తపల్లి,మేచరాజుపల్లి,మదనతుర్తి,రామన్నగూడెం,ఎర్రబెల్లిగూడెం మీదుగా కనీసం రెవిన్యు, మైనింగ్, ఆటిఓ, పోలీసుశాఖల అడ్డుఅదుపు లేకుండా విచ్చల విడిగా,డ్రైవర్ అర్హత ఉందా లేదా అనే భయం లేకుండా ఇసుక రవాణా జరుగుతుందని అయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తు; టన్నారు .అడ్డుఅదుపులేని అతివేగంతో ఇసుక రవాణాతో మునిగలవీడు నుండి మానుకోట వైపు ఇసుకలోడుతో వెళ్తున్న ట్రాక్టర్,మహబాద్‌నుండి బైక్‌పై నెల్లికుదురు వైపుగా వస్తున్న బైక్‌ను శ్రీరామగిరి,పంతుల తండా శివారు మహబాద్ ప్రధానరొడ్డుపై డీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన గురువారం చోటుచేసుకోగా,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైన అధికారులు ఇప్పటికైన స్పందించి ఇసుకదందాను నియంత్రించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

**- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేతవెంకన్న**

*బచ్చన్నపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకన్న తెలిపారు. సోమవారం పీఏపీఎస్ సీఈఓ కాశ బాలస్వామి ఆధ్వర్యంలో మండలంలోని నక్కవానిగూడెం, ఇటకాలపల్లి, రామచంద్రపూర్, కొన్నే, లింగంపల్లి, మనసాన్‌పల్లి, పడమటి కేశవాపూర్, గంగాపూర్ గ్రామాలలో మండలనాయకులు, స్థానిక నాయకులతో కలసి కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం తక్కువధరకు దళారుల పాలుచేయకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ కాశ బాలస్వామి, కాంగ్రెస్‌పార్టీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ, కోడవటూర్ ఆలయ కమిటీ చైర్మన్ అముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి హరిబాబు గౌడ్, జంగిటి విద్యానాద్, ఎండి.మసుద్, ఎడ్ల మదుసూదన్‌రెడ్డి, జిల్లెల దాయకర్ రెడ్డి, జ్యోతి బాస్కర్, దత్రపు నరేష్, మాసపేట రవిందర్ రెడ్డి, బందారం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో స్పాట్ అడ్మిషన్..!

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు ఈనెల 17 నుండి 21 వరకు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు కళాశాల కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరుగుతాయని తెలిపారు. 2025-26 ఐసెట్‌సెట్ అర్హత పరీక్ష ఉత్తీర్ణత అయినా, కానీ అభ్యర్థులు కూడా ఈ స్పాట్ అడ్మిషన్ కార్యక్రమానికి హాజరై తమ అసలు సర్టిఫికెట్లు సమర్పించి సీట్లు పొందవచ్చని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, కాస్ట్ సర్టిఫికేట్, ఆధార్‌కార్డ్, ఫోటోలు తదితర పత్రాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని, సెల్ నెంబర్ 9182491632 సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు.

## 18వ తేదీన ఉపాధి హామీ 17వ సామాజిక తనిఖీలు

*బచ్చన్నపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

18వ తేదీన ఉపాధి హామీ 17వ సామాజిక తనిఖీలు నిర్వహిస్తారని ఎపివో కృష్ణ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకింద జరిగిన పనులపై సమీక్ష ఉంటుందని, ఈ తనిఖీలలో, పనుల వివరాలు, కూలీల హాజరు, తదితర అంశాలపై అధికారులు సమీక్షిస్తారన్నారు. ఈ సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధిహామీ పనులకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు, తద్వారా పథకం అమలుతీరును సమీక్షిస్తారని, గతంలో చేపట్టిన ఉపాధిహామీ పనుల వివరాలను అధికారులు వివరిస్తారు. పనుల్లో జరిగిన తప్పిదాలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ఈ తనిఖీలు దోహదపడ్డాయి అని తెలిపారు.

# కాటారం వార్త

## సీపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**-వైద్యులు డాక్టర్‌లు డి.మమత, యం.జ్యోతి**

మహాముత్తారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు బోర్లగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సీపీఆర్‌పై డాక్టర్‌లు డి.మమత, యం.జ్యోతిలు అవగాహన కల్పించారు. ఇటీవలకాలంలో ఆకస్మాత్తుగా వస్తున్న కార్డియాక్ అరెస్ట్‌లను ఎదుర్కోన్న వారిని సకాలంలో కాపాడేందుకు కార్డియో పల్మనరీ రిసటేషన్(సీపీఆర్‌పై)పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సీపీఆర్ అనేది కార్డియాక్ అరెస్టులను ఎదుర్కోంటున్న ఊపిరి పీల్చడంలో ఇబ్బందులు పడుతున్న వ్యక్తులను తిరిగి పునరుదరించడానికి లైఫ్ సేవింగ్ టెక్నిక్‌గా ఉపయోగపడుతుందన్నారు. మీ భుజాలను చేతులపైకి నిటారుగా ఉంచి, ఛాతీని కనీసన 5నుండి 6సెంటీమీటర్ల(2నుండి 2.5అంగుళాలు) లోతుకు నొక్కాలని, నిమిషానికి 100నుండి 120సార్లు అనే స్థిరమైన రేటుతో కుదింపులు, 2 శ్వాసల చక్రాలను పునరావృతం చేయాలన్నారు. ప్రాథమిక చికిత్సలాంటిదని, ప్రాణాలను నిలుపుతుందని, ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, రోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు రుణపడి ఉంటాం

**-ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పెగడపల్లి తండా వాసులు**

మహాముత్తారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామ పంచాయతీలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పెగడపల్లి గ్రామంలో తండా ప్రజల కోసం బోర్వెల్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా తండాలను వాడుకొని లబ్ధి పొందిన బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా లంబాడాల సామాజిక వర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. గ్రామ ప్రజల, తాగునీటి సమస్య బోర్వెల్ విషయమై శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి, శ్రీధర్‌బాబు ఇచ్చిన మాట ప్రకారం బోర్వెల్ వేయించడం జరిగిందనీ తెలిపారు. వారు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారం, మాజీ సర్పంచ్ దాదు నాయకులు, శ్రీరామ్ నాయక్, ప్రహ్లాద్ నాయక్, నందు నాయక్, తండా పెద్దలు పత్తి నాయక్, గ్రామ మహిళా అధ్యక్షురాలు రమా, యువజన నాయకులు వావిళ్ల రవి, రాంబాబు, రాజేందర్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన శిశువులను తయారు చేసే బాధ్యత అంగన్వాడీ పైనే ఉంది

**-నిబద్ధతతో పనిచేసి పోషణ లోపం లేకుండా చూడాలి..**

**-జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు**

**-రక్తహీనతను దూరం చేసేందుకు ఇందిరమ్మ అమృతం దోహదం**

**-మహదేవపూర్ ఐసిడిసిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

మహదేవపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త







మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం మహాదేవపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్‌లో నిర్వహించడం జరిగింది. పోషణ మాసంకి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ కమిటీ చైర్మన్ రాజబాబు హాజరయ్యారు. రాజబాబు మాట్లాడుతూ..పోషణ ఆహార దినోత్సవం, పోషణ మాసము గురించి వివరించారు. ఆరోగ్యవంతమైన శిశువులను తయారు చేసే బాధ్యత అంగన్వాడీ టీచర్స్ పైన ఎక్కువగా ఉంది ప్రతి ఒక్కరు కూడా నిబద్ధతతో పనిచేయాలని చెప్పడం పోషణ లోపం లేకుండా తీర్చిదిద్దే బాధ్యత టీచర్స్ తీసుకోవాలని వివరించడం జరిగినది. సీడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ..గర్భిణీ బాలింతలకు సమతుల్య పోషకాహారము గురించి వివరించడం జరిగినది. అలాగే ప్రతి గర్భిణీ కూడా రక్తహీనతతో బాధపడకుండా 12.5 ఉండేలా చూసుకోవాలి మొలకలు చిరుధాన్యాలతో కూడిన ఆహారం తప్పనిసరి తీసుకోవాలని అలాగే పాలు గ్రుడ్డు తప్పనిసరిగా ఆహారంలో ఉండాలి అని గర్భిణీ బాలింతలు ఐరను ప్రోటీన్ ఫుడ్ తీసుకోవాలి. ప్రతి గర్భిణీ కూడా డెలివరీ అయ్యేవరకు 10 నుంచి 12 కేజీల బరువులు కచ్చితంగా పెరగాలని అప్పుడు బేబీ చాలా ఆరోగ్యవంతమైన శిశువుగా పుట్టడానికి అవకాశం ఉంటుంది. అలాగే విశ్రాంతి విశ్రాంతి తప్పకుండా తీసుకోవాలి . కిషోర బాలికలు, కాబోయే తల్లులు కాబట్టి ఏ ఒక్క బాలికలో కూడా రక్తహీనత ఉండకూడదన్నారు. వారు తీసుకునే ఆహారంలో ఖచ్చితంగా చిరుధాన్యాలను మొలకలను భాగం చేసుకోవాలని వివరించడం జరిగినది. వెయ్యి రోజుల ప్రాముఖ్యతను (గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లల)గురించి వివరించడం జరిగినది. అలాగే 14 నుండి 18 సంవత్సరంల పిల్లలకి మా అంగన్వాడీ సెంటర్స్‌లో ఇందిరమ్మ అమృతం ద్వారా పల్లి పట్టిని నెలకు 30 చొప్పున ఇవ్వడం జరుగుతుంది రక్తహీనతను దూరం చేసుకోవాలని వివరించడం జరిగినది. వాటిని కచ్చితంగా తీసుకొని రక్తహీనతను దూరం చేసుకోవాలని వివరించడం జరిగినది మెడికల్ ఆఫీసర్ సుస్మిత గారు మాట్లాడుతూ రక్తహీనతతో చాలామంది పిల్లలు ఉంటున్నారు. ప్రతి ఒక్కరు కూడా ఐరన్ ఆహారంలో ఉండేలా చూసుకోవాలని మరియు ఆకుకూరలు నువ్వులు పల్లీలు మరియు డ్రై ఫ్రూట్స్ కచ్చితంగా ఆహారంలో ఉండేలా తీసుకోవాలి. అలాగే కూల్ డ్రింక్స్ కి దూరంగా ఉండాలని చెప్పడం జరిగినది. శరీరంలోనే హిమోగ్లోబిన్ పర్సంటేజ్ ఎక్కువ ఉన్నట్లయితే ఫ్యూచర్లో సర్వికల్ క్యాన్సర్ కి దూరంగా ఉండవచ్చు అని వివరించడం జరిగినది. వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది స్కూల్ హెచ్ఎం ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఐరన్ ప్రోటీన్ లోపించడం వలన వచ్చే ఇబ్బందులను వివరించి తప్పకుండా తీసుకునే ఆహారంలో ఇవి ఎక్కువ ఉండేటట్టు చూసుకోవాలి. అలాగే పుట్టిన పిల్లల్లో చాలా ఎక్కువ మంది 2.5 కేజీల కంటే తక్కువ జన్మించడం జరుగుతుంది. కావున గర్భిణీ దశ నుంచి సమతుల్య పోషకాహారము తప్పనిసరిగా తీసుకోవాలి. వీలైనంత ఎక్కువగా తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం జరిగినది. ప్రపంచ ఆహార దినోత్సవం గురించి వివరించడం జరిగినది. చైల్డ్ కోఆర్డినేటర్ తిరుపతి గారు మాట్లాడుతూ 1098 గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం తదనంతరము శ్రీమంతములు అన్నప్రాసన అక్షరాభ్యాసములు చేపించడం జరిగినది. స్కూల్ పిల్లలకు వ్యాస రచన మరియు డ్రాయింగ్ నిర్వహించి పిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగినది. ఫుడ్ స్టాల్ ను ఎంఈఓ గారు మరియు స్కూల్ టీచర్స్ పిల్లలు 400 మెంబెర్స్ సందర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రకాష్ బాబు, ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఎం. మధు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగరాణి, శివరాణి, రమాదేవి, వీణ, పోషన్ అభియాన్ స్వప్న, చైల్డ్ కో-ఆర్డినేటర్ తిరుపతి, సాయిరాం, ఎన్‌జీఓ సమ్మయ్య, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ పిల్లలు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో యూత్ కాంగ్రెస్ ముందుండాలి

**-ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా ఉండాలి..**

**-యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్**

**-ధన్వాడలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సమీక్ష సమావేశం..**

**-నేటి నుండి నూతనంగా గ్రామాలలో నూతన కమిటీల ఏర్పాటు**

కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలు, పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన చర్యలపై కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి యువతను పార్టీతో కలిపి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకుల త్యాగాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరవేయడం యూత్ కాంగ్రెస్ ముఖ్య బాధ్యతగా నిర్ణయించారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించి, ఆ పథకాలు అందరికీ చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సేవను తమ ధ్యేయంగా చేసుకోవాలని సూచించారు. అదే విధంగా గురువారం వరకు ఉన్న యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను రద్దు చేయడం జరిగింది. అలాగే నేటి నుండి నూతన కమిటీలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల కమల్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, గడ్డం క్రాంతి, రెబల్ రాజ్ కుమార్, మోత్కూరి అవినాష్, సాధుల శ్రీకాంత్, బక్కతట్ల వినీత్, జాటోత్ వంశీ నాయక్, పర్శవేని నగేష్ యాదవ్, మంథని పట్టణ అధ్యక్షుడు పెంటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోడాటి అశోక్ అనూష కూతురు చిట్టి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఖయ్యూం, నాయకులు నీలం రవి, పక్కల వెంకటేష్, శ్రీనివాస్, ఎండి. ఖలీమ్ బేగ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.10వేల అప్పు ప్రాణం తీసింది..!

**-భర్త కాపాడుకోవడం కోసం అడ్డువెళ్ళి భార్య మృతి**
**-తీవ్ర గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతున్న భర్త**
**-పరిస్థితి సైతం విషమంగా ఉందంటున్న వైద్యులు**

నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



పది వేల అప్పు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన మేరగుర్తి మల్లయ్య సమ్మక్క దంపతులకు రమేష్,సురేష్ లు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు రమేష్ కు పెళ్లై ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత 8 ఏండ్ల కిందట రమేష్ భార్య చనిపోయింది. తర్వాత గీసుకొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన స్వరూప (35) తో ఇదే గ్రామంలోనే సహజీవనం చేస్తున్నాడు. స్వరూప భర్త చనిపోయాడని ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. నాలుగు నెలల కిందట తమ్ముడు సురేష్ తన అన్న రమేష్ కు రూ.10వేలు అప్పుగా ఇచ్చాడు. తిరిగి అప్పు తీర్చమని అడిగితే ఇవ్వడం లేదంటూ ఇటీవల పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ సైతం నిర్వహించినట్లు తెలుస్తోంది.



క్షణికావేశంలో దాడి..!నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన రమేష్ గత పదేళ్ల కిందట బతుకుదెరువు కోసం అదే మండలానికి చెందిన కొండాపురం గ్రామానికి వలస వెళ్ళారు. బ్రెడ్ బన్ (డబల్ రొట్టె) అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం తన బంధువులు చనిపోవడంతో రమేష్, అతని భార్య చావు కార్యక్రమాలకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్నారు. వేడినీళ్లు పెట్టలేదని అతని తల్లితో గొడవ పెట్టుకున్నారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఇంటికి వచ్చిన సురేష్ తన అన్నను తన డబ్బులు ఇవ్వాలంటూ గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది.



ఈ నేపథ్యంలో కత్తితో అన్నపై సురేష్ దాడి చేశాడు. ఈ దాడిలో రమేష్ కు రెండు చోట్ల కత్తి పోట్లు బలంగా తగిలాయి. పక్కనే ఉన్న స్వరూప తన భర్తను కొట్టకండి అని ఆపడానికి ప్రయత్నించగా సురేష్ ఆమెపైన సైతం దాడి చేశాడు. స్వరూపను పొత్తి కడుపు చాతి భాగంలో కత్తితో పొడిచి అక్కడ నుండి సురేష్ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సహాయంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి గాయాల పాలైన భార్యాభర్తలిద్దరిని తరలించారు. చికిత్స పొందుతూ స్వరూప మృతి చెందింది. తీవ్ర గాయాల పాలైన రమేష్ ను మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఎంజీఎం లో చికిత్స పొందుతున్న భర్త రమేష్ ఆరోగ్య పరిస్థితి సైతం విషమంగా ఉందని అక్కడి వైద్యులు పేర్కొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుల తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## తెలంగాణ రాష్ట్రం బంద్‌ను విజయవంతం చేయాలి

**-బీసీ రాజ్యాధికార సమితి**

నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త



42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ పిలుపునిచ్చారు. వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని వివిధ కుల సంఘాలకు సంబంధించినటువంటి కుల పెద్ద మనుషులు ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగస్తులు విద్యావంతులు మేధావులు సీనియర్ సిటిజన్స్ స్వచ్ఛంద సంస్థ వాళ్లు వివిధ పార్టీలో పని చేస్తున్న బీసీ యువ నాయకులు విద్యార్థులు యువకులు మహిళలు హమాలీ కార్మికులు రిక్షా కార్మికులు పండ్ల వ్యాపారులు కూరగాయ వ్యాపారులు కుల వృత్తుల వాళ్లు ప్రతి ఒక్కరూ మీయొక్క బాధ్యతగా బీసీ వర్గానికి 42 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలను మన తరానికి ముందు తరాల వారికి అందాలని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రోడ్డు పైకి వచ్చి బందు పాటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ప్రతిపక్షాల పైన తీవ్రమైన ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం మొత్తం మూకుమ్మడిగా బీసీ జేఏసీలు అందరూ కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని బందు పాటించాలని వారు కోరారు.

## ఘనంగా పోషణమాసం వేడుకలు

ఖానాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



పోషణ మాసం వేడుకలను అంగన్వాడీ సూపర్‌వైజర్ మాధవి అధ్యక్షతన మండలంలోని బుదరావుపేట గ్రామంలో గల రైతు వేదికలో గురువారం ఘనంగా నిర్వహించారు. పోషణ లోపం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రమేష్, సీడీపీవో మధురిమ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పోషకాహారం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యమైన ఆహారాన్ని అందించేలా కృషి చేస్తున్నాయని అన్నారు. ఆహార నియమాల్లో, ఆకు కూరలతో పాటు పండ్లను కూడా ఆహార నియమాల్లో ఒకటి చేయాలని అన్నారు. అంగన్వాడీ సేవలకు సంతోషపడిన మంగళవారిపేట గ్రామానికి చెందిన గొంది నాగేశ్వరరావు సరితలు గర్భిణీస్త్రీలకు సీమంతాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేదంపై అవగాహనలో భాగంగా ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమ, వాసంతితో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని బీసీ కుల సంఘాలు సామాజిక కార్యకర్తలు వివిధ రాజకీయ పార్టీల బీసీ ముఖ్య నాయకులు కలిసి భూపాలపల్లి జిల్లా టౌన్ లో జేఏసీ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కమిటీ ముఖ్య ఉద్దేశం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం అన్ని సంఘాలు అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఒకే వేదిక మీద ఉండి బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగపరంగా షెడ్యూల్ 9 లో చేర్చడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. భూపాలపల్లిలో దానికి గాను జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల నుండి చైర్మన్ కన్వీనర్ కో కన్వీనర్ వైస్ చైర్మన్ పదవులు అందరి సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కమిటీకి చైర్మన్గా పైడిపల్లి రమేష్ ఎన్నుకోవడం జరిగింది. అందరి ఆమోదంతో గతంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసే సబ్బండ వర్గాలను ఏకం చేయడంలో ముందున్న రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దానికి అన్ని సంఘాలు రాజకీయ పార్టీ నేతలు మద్దతు ఇవ్వడం జరిగింది. అనంతరం పార్టీ నాయకులు సంఘ నాయకులు మాట్లాడుతూ అందరం ఒకే వేదిక మీద ఉండడంవల్ల తెలంగాణ సాధించుకోగలిగాము. ఇప్పుడు కూడా అదే స్పూర్తితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోవడంలో ఒక బలమైన ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. !!బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి....చైర్మెన్ గా పైడిపెల్లి రమేష్ (రజక),వర్కింగ్ చైర్మెన్ గా గట్ల రాజన్న, కన్వీనర్లు గా అందె భాస్కరా చారి, జోగు బుచ్చన్న, కో కన్వీనర్లు గా బర్ల గట్టయ్య పటేల్,క్యాతారాజు సాంబమూర్తిరజక, గుమ్మడి ప్రదీప్ పటేల్, మేకల సంపత్ యాదవ్, అమృత అశోక్ కురుమ, నలిగేటి సతీష్ యాదవ్, పోతర్ల మల్లికార్జున్, కో ఆర్డినేటర్ గా శేఖర్ నాని (పద్మశాలి ),మహిళా కమిటీ చైర్మెన్ మేకల రజిత, వర్కింగ్ చైర్మెన్ పద్మ ,కన్వీనర్ పద్మ ఎన్నికయ్యారు.



## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల, అక్టోబర్ 16 ప్రభాతవార్త :



మండలంలోని నైన్ పాక గ్రామంలో గత నెల రోజులుగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. గ్రామంలోని అంగన్ వాడి టీచర్లు సుజాత ,సుభద్ర ,కరుణ ఏర్పాటు చేసిన కూర గా, ఆకుకూరల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం సూపర్ వైజర్ జయప్రద అధ్యక్షతన జరిగిన మాస ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళా రెడ్డి , ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య లు హాజరై మాట్లాడారు. మాత శిశు సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడి కేంద్రాలలో కిషోర బాల బాలికలకు, గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యంతో దేశ ప్రజలు ఉండాలనే ఉద్దేశంతో ఐసిడిఎస్ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాయని గుర్తు చేశారు. సంపూర్ణ ఆరోగ్యంతో విద్యార్థులు ఉన్నప్పుడే వారి విద్యా సామర్థ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కేంద్రాలను నడిపిస్తూ, ప్రభుత్వ ఆశయాలను సాధించాలని కోరారు. అనంతరం సూపర్ వైజర్ జయప్రద మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల రోజుల నుండి పోషణ మాస ఉత్సవాలను నిర్వహించి, అనేక అంశాల మీద అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కోసం కృషిచేసిన, అంగన్ వాడి టీచర్ల కు , జిల్లా, మండల అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, గర్భిణీలకు, బాలింతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు సందర్భంగా నలుగురు గర్భిణీలకు శ్రీమంతాలు, నలుగురు కిశోర బాలికలకు అక్షరాభ్యాసం చేశారు . ఈ కార్యక్రమంలో ఐకెపి కార్యదర్శి పుష్పలీల, అంగన్వాడీ టీచర్స్ సుజాత, ఉమా, సాధన, వసంత, మెహర్ నిస్సా, హైమావతి, ఆశ వర్కర్స్ సాయి వేద ,సుమలత ,ఐకెపి సీఏలు రమేష్, శ్యామల ఆయాలు సరోజన, వనమాల,అస్మత్, గర్భిణీ , బాలింతలు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి సాగర్

చిట్యాల, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

మండలంలోని గోపాలపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యముతో మృతి చెందిన ముదురుకోళ్ల సారక్క, అజ్మీర నంద నాయక్ కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ గురువారం పరామర్శించి, ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ కృష్ణ, నాయకులు కాట్రేవుల కుమార్, ఏరుకొండ రఘు, పో శాల రాజు, అంబాల రాజు, పోతుల సృజన్, కోరుకొప్పుల అశోక్, కూ నూరి శివకృష్ణ, గుండెబోయిన రమేష్ తదితరులు ఉన్నారు.



# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి.**
**ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి.**
**ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూస్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు చేయూత

**భాధితులకు అండగా కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ.**
**వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ.**







**వెంకటాపురం,ప్రభాతవార్త** వరద బాధితులకు అండగా కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ నిలుస్తోంది.వెంకటాపురం మండలంలోని కాఫేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులు మూడువందలయాభై మందికి నిత్యావసర వస్తువులు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వెంకటాపురం మండల తాహసిల్దార్ వేణుగోపాల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ , సొసైటీ అధ్యక్షులు చిడెం మోహన్ రావు ,బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు పాల్గొన్నారు. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సహాయ సహకారాలు అందించడం అభినందనియమని కొనియాడారు. సంస్థ ద్వారా మరిన్ని సేవలు అందించాలని కోరారు .కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ 2002 సంవత్సరంలో ప్రారంభించి ఏజెన్సీ ప్రాంతంలో వివిధ పథకాలు,అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కాఫేడ్ సంస్థ మొట్టమొదటిసారిగా గ్రామల్లో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మహిళలను సంతకాలు పెట్టే విధంగా వారి అభివృద్ధికి కృషి చేసారని అన్నారు. గ్రామంలో బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ సేవలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సేవలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, గొంది హనుమంత్, వెంకటాపురం వాజేడు మండల యానిమేటర్స్ ప్రశాంత్, నరేష్, ప్రసాద్ఇందిరా,సుజల,పద్మ ,భాస్కర్, స్వరూప ,రమాదేవి, కిషోర్, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుడవర్తి నరసింహా మూర్తి, కాంగ్రెస్ నాయకుడుపిల్లరిశెట్టి మురళి ,ఫాధర్ ఇనరెడ్డి పాల్గొన్నారు

# పోషణ మాసం ముగింపు వేడుకలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,




పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలో ని కొడిశలకుంట సెక్టార్ లోని అబ్బాపూర్ అంగన్వాడీ అంగన్వాడీ సెంటర్లో గురువారం పోషణ మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి టి.రవి, ములుగు ప్రాజెక్టు, సీడీపీఓ కే.శిరీష ముఖ్య అతిధులుగా హాజరైనారు.ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు నెలరోజుల పాటు ప్రాజెక్ట్, సెక్టార్,అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వివిధ అవగాహన కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈ నెల రోజుల పాటు పోషకాహారం, ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు, పిల్లలకు అనుబంధ పోషకాహారం,ప్రీ స్కూల్ పిల్లలకు ఈసీసీఈ కార్యక్రమాలపై అవగాహన,స్థానిక ఉత్పత్తులు, స్థానికంగా లభించే ఆహార పదార్థలపై అవగాహన,కిషోర బాలికలలో, గర్భిణీలలో రక్త హీనత పై అవగాహన,ఊబకాయంపై అవగాహన కల్పిస్తూ గ్రామ,పట్టణ స్థాయిలో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు,చిన్న పిల్లలు ప్రోటీన్స్, విటమిన్లలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.కిషోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను సమృద్ధిగా తీసుకోవాలని తెలిపారు, స్త్రీల రుతు క్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.సరైన పోషక ఆహారము తీసుకోవడం స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా మిల్లెట్స్ మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారము తీసుకోవాలన్నారు. రుతుక్రమ సమయంలో తగినంత విశ్రాంతి, పోషకాహారము తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పిల్లలకు అక్షరాబ్యాసం నిర్వహించడం జరిగింది.

# ములుగు వార్త

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి.

**మంత్రి సీతక్క.**
**వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ ను సందర్శించిన మంత్రి.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వెంకటాపూర్ మండలం పాలంపేట లోని హరిత కాటేజ్ లో గురువారం నిర్వహించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ శిక్షణలో భాగంగా గత తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సందర్శించి,శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్తో ముఖాముఖి మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.మంత్రి సీతక్క కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన జీవితంలో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి వచ్చిన మీ అందరికీ అభినందనలు,. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ మంత్రి పర్యాటక రంగానికి, మేడారంకి ఏవిధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో, టూరిజం తెలంగాణలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్ కి ప్రజలకు పర్యాటకం ఏ విధంగా దోహదపడుతుందనే అంశాల గురించి వివరించారు.శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వైఎల్ శ్రీనివాస్ క్యాంపుకు వచ్చి వాలంటీర్స్ కి ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ గురించి వివరించారు.డాక్టర్ జి.మహేష్ హెరిటేజ్ ఆఫ్ తెలంగాణ మీద ప్రసంగించారు.ఆ తర్వాత డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ తెలంగాణ టూరిజం ప్రొడక్ట్స్ తెలంగాణ టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది తెలంగాణ టూరిజం యొక్క విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు సఫలం

**మంత్రి సీతక్క.ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో వెలుగు.**
**అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును మంత్రి సీతక్క,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు.పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని, పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు.ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు కూలీలకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని మంత్రి అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళ్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటాం దానసరి సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బుధవారం, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. పసర గ్రామాల్లోని గత కొద్ది రోజుల క్రితం మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస సత్తిరెడ్డి, కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా నేనున్నానని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పసర యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి తండ్రి అయినా కొల్లు బిక్షం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి అన్నారు. ఎన్.ఎస్.యు.ఐ. మండల అధ్యక్షులు పెండెం తేజ,తండ్రి



అయినా పెండెం సోమయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబా దనసరి అనసూయ సీతక్క పరామర్శించి వారి కుటుంబాలకు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పల కాపాడుకుంటాం అని, మరణించిన వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే వారికి ఎటువంటి కష్టం వచ్చిన అండగా నేనుంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సీనియర్ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, పులి గుజ్జు వెంకన్న, భూక్య సుమలత, చొప్పదండి వసంత, ఏనుగు సునీత, మిరియాల యాదగిరి రెడ్డి, దేపాక కృష్ణ, శ్రీను, రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

సూపర్వైజర్ వసం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 16:

గర్భిణీ స్త్రీలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ వసంత అన్నారు.పోషణ మాసోత్సవాలలో భాగంగా చిన్న బోయినపల్లి సెక్టార్ లోని దొడ్ల కొత్తూరు అంగన్వాడీ టీచర్ స్వరుప రాణి ఏర్పాటు చేసిన సమావేశానికి సూపర్వైజర్ వసంత హాజరై పోషణ మాసం యొక్క ఉద్దేశంను మహిళలందరికీ వివరిస్తూ పోషకాహార లోపాన్ని, రక్తహీనతను, మాతృ మరణాలను, శిశు మరణాలను తగ్గించేందుకు సేంద్రియ ఎరువులు వాడి పండించిన కూరగాయలు, ఆకుకూరలను వంటలో ఉపయోగించుకున్నట్లయితే బలవర్ధకమైన ఆహారము భుజించవచ్చన్నారూ. అప్పుడే రోగాల బారిన పడకుండా పిల్లలు ,తల్లులు ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యం అని ఏ పని చేయాలన్న మనం ఆరోగ్యంగా ఉంటే అన్ని రంగాలలో విజయం సాధించవచ్చు అని అన్నారు.అలాగే గర్భవతి దశ నుండి వెయ్యి రోజులు తల్లి బిడ్డకు చాలా



చాలా క్లిష్టమైన పరిస్థితులు వాటిని ఎదుర్కోవాలి అంటే ప్రతి నెల తప్పనిసరి ఆరోగ్య పరీక్షలు, బరువు ,ఎత్తులు వ్యాధి నిరోధక టీకాలు ప్రశాంతమైన వాతావరణంలో తల్లులు, పిల్లలు గడపాలని వివరించారు. పరిసరాల పరిశుభ్రత పాటించి మొక్కలు నాటుకోవాలని వివరించారు. క్రమ శిక్షణ పెంపొందె విధంగా ప్రీ స్కూల్ విద్యను అందించాలని అంగన్వాడీ టీచర్లకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నబోయినపల్లిసెక్టార్ అంగన్వాడీ టీచర్స్ మహిళలు హాజరైనారు.

## అనాథైన బాలుడు,,, అక్కున చేర్చిన సీతక్క,

మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 16



తల్లిమరణంతొ గొత్తెకోయ శిశువు అనాథైతె సీతక్క అక్కున చేర్చుకుని ఆదుకునె, ఈవిషయం ములుగుజిల్లాలో సంచలనం అయింది ఆ గూడెం గొత్తెకోయ గిరిజనులు తెలిపినవిషయం, తాడ్వాయిమండలంలోని తక్కెళ్లపాడు గూడెంకు చెందిన మడకం లక్షి ్మ పరిటినొప్పులతొ బాద పడుతుంది, ఆగూడెం నార్లాపురంకు చాలాదూరంగా విసిరిపారేసినట్లుగా అడవిలొ ఉంటుంది, సరైనరోడ్డు కూడలేక ఇబ్బందులు పడుతున్నారు బురద రోడ్డు నుంచేవిల్లేది, గొత్తెగూడెంకు చెందిన గర్ణిణి మహిళా పురిటి నొప్పులతొ బాధపడుతుంది, వైద్యం అందక సతమతమయ్యరు, ఆ గూడెం నుంచి కావడిలొ ఆమహిళను మోసుకోని రోడ్డుకు చేర్చి అంబాలెన్స్ లొ ఎం జి ఎం తరలించారు, అప్పటికే ఆ మహిళకు పురిటినొప్పులు మరొకవైపు పసికలు, జ్వరం రావడంతొ ఆందోళన కరంగా మారింది. వైద్యులు పరీక్షలు చేస్తుండగానె పసికలు విషమించి మృతిచెందింది. ..జన్మించిన మగ శిశువుకు పసికలు,,!!!!!!!!!!!తల్లిమరణంతొ జన్మించిన ఆశిశువుకు పాలుతాగి పసికలు సోకాయి, ఎం జి ఎం లొ వైద్యులు సతమతం అవుతున్నారు, మెరుగైన వైద్యంచేస్తెనె ఆ శిశువు బతికె అవకాశాలు ఉన్నట్లు వెంట ఉన్నగొత్తెకోయలకు వైద్యులు తెలిపారు, చేతులు డబ్బులు లేవు ఆకలితొ ఇబ్బందులు పడుతున్న ఆ గొత్తెగూడెం వాసులకు ఏమిచేయాలొ తెలియదు,సతమతం అయ్యారు, ఇప్పటికె ఆలస్యం అయింది,ఈ విషయం ఎవరు మంత్రిసీతక్క చెవిన వేశారు, తొందరగా వైద్యం చేయకపోతె పసికలు విషమించి మరనించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు, ..ఆర్థికసాయంచేసి శిశువుకు మెరుగైన వైద్యం అందించె,,!!!!!!!!!!!!గొత్తెకోయబాలుడు ప్రాణాపాయం, కొట్టుమిట్టాడు తున్నాడు ఈవిషయం తెలవడంతొ మంత్రిసీతక్క తన పీ ఎ ను పంపించి మెరుగైన వైద్యానికి కావలసిన ఆర్థికసాయం చేశారు, ఈడబ్బుతొ ఆ శిశువుకు వైద్యపరీక్షలు చేస్తున్నారు, ఈవిషయం జిల్లాలోనె సంచలనమైంది, జిల్లావ్యాప్తంగ, సీతక్క సాయంకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు, తాడ్వాయి మండల కాంగ్రేసు నాయకులు మహిళా సంఘాలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.అంతె కాకుండా ఆశిశువు పెరిగేదాక అయెఖర్చంతా తనె సాయం చేస్తమని తెలిపినట్లు సమాచారం ఇదిలా ఉండగా మృతిచెందిన తల్లి మడకం లక్షి ్మ దశదినకర్మకు అయెఖర్చులను సైతం సాయం చేసినట్లు కావలసి సామాగ్రిని ఇచ్చినట్లు తెలిపారు,

## పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణం ప్రమాదం

ప్రతీ ఒక్కరూ దీపావళి షాప్ లకు అనుమతులు తీసుకోవాలి.

ఎస్ఐ. టీవీఆర్ సూరి.

**మంగపేట అక్టోబర్16, ప్రభాతవార్త.** పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు చేరవేయరాదు అని ఆవిధంగా ప్రయాణం ప్రమాదకరమని ప్రాణాలతో చెలగాటం వద్దని మంగపేట ఎస్ఐ.టీవీఆర్ సూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహన దారులు ప్రతీ ఒక్కరూ వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని సూచించారు. అదే విధంగా మండలంలో దీపావళి దుకాణాలకు సరైన అనుమతి పత్రాలు లేకుండా దీపావళి టపాసులు అమ్మ రాదని ప్రతీ ఒక్కరూ షాపు లకు అనుమతి పత్రాలు తీసుకోవాలని లేకుంటే ఇబ్బందులు పడతారని ఎస్ ఐ సూచించారు.

# ఏటూర్‌నాగారం వార్త

## మడకం లక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటాం

మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**మంగపేట అక్టోబర్16, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ శివారు రేగుల పెల్లి గ్రామంలో ఇటీవలే మృతి చెందిన మడకం లక్షీ ్మ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం (రేగులపల్లి ) గ్రామానికి చెందిన మడకం లక్షి ్మ ఇటీవల కాలం నుండి అనారోగ్యం తో బాధ పడుతూ మంగళవారం రోజున స్వర్గస్థులు అవ్వగా విషయం తెలుసుకున్న మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవ తో 5000 రూపాయలు,50 కేజీ ల బియ్యం ను దశదిన కర్మలకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేవార సత్యనారాయణ మరియు గూడెం పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు..

## పేదరికం ఉన్నత చదువుకు అడ్డంకి కాదు. కుంజా సూర్య.

మంగపేట అక్టోబర్16, ప్రభాతవార్త.



కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయి కి చేరుకొని తల్లిదండ్రులకు, మన జిల్లా కు మంచిపేరు తీసుకొని రావాలి అని యువ నాయకులు ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య అన్నారని మండల నాయకులు తెలిపారు. మంగపేట మండల కేంద్రం లో త్మిమ్మపేట గ్రామానికి చెందిన పూసల కన్నయ్య, స్వరూప దంపతుల కుమారుడు రామ్ చరణ్ కష్టపడి చదుకొని సూర్యాపేట లో ఎంబీబీఎస్ సీటు సంపాదించినందుకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు నియోజకవర్గ యువ నాయకులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యన్న చొరవ 25,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు .ఎల్లవేళలా యువత కు నేనున్న అని మరొకసారి చాటిచెప్పిన సూర్య ని తల్లికి దగ్గ తనయుడు అని ఆ గ్రామస్తులు కొనియాడారు ఈ సందర్భంగా యువకున్ని శాలువా తో సన్మానించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం లో మైల జయరాం రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా, సీనియర్ నాయకులు చిన్నపల్లి రాంబాబు, బసరికానీ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్స పోస్టర్ ఆవిష్కరించిన ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ




**ప్రభాతవార్త ఏటూరునాగారం అక్టోబర్ 16:** సంజో ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్స పోస్టర్ ను స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ గురువారం ఆవిష్కరించారు. ఈనెల 22 నుండి 30 వరకు ఏటూరు నాగారం గిరిజన భవన్ నందు శంకర నేత్రాలయ హైదరాబాద్ వారిచే సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒకప్రకటనలో కోరారు.

## సూపర్ లగ్జరీ బస్సులో అత్యధిక ఇంధన ఆదాయం తీసుకొచ్చిన డ్రైవర్ బి. బాలు

### ఘనంగా సన్మానించిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*అక్టోబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ వరంగల్ 1 డిపోలో ప్రగతి నగర్ మంగపేట రూట్ లో బస్సు నెంబర్ టీఎస్03 జెడ్ 0438 బిఎస్ 6 సూపర్ లగ్జరీ బస్సులో 606 కిలోమీటర్లు తిరిగి హెచ్ఎస్డి ఆయిల్ 91, కె ఎం పి ఎల్ 6.65 తీసుకొచ్చిన బి బాలును ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క డ్రైవరు బాలును ఆదర్శంగా తీసుకొని అత్యధిక ఇంధన పొదుపు తీసుకురావాలని ఈ రీజియన్ కు మంచి పేరు తీసుకురావాలని మరియు ఇంధన పొదుపు ద్వారా సంస్థ ఆదాయం పెరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్,, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిపో మేనేజర్ అర్పిత, ఎం ఎఫ్ అమల, ఎం ఎఫ్ గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్ కుమార్, ఎస్ డి ఐ ఎస్ ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ఫర్ జస్టిస్ ని జయప్రదం చేయండి

*అక్టోబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాదించటానికి అక్టోబర్ 18 న బీసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని వరంగల్ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గిపోవడం ఉన్న రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని అభిప్రాయపడినారు. స్థానిక సంస్థలలో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే 2019లో 23 శాతానికి తగ్గినాయి కానీ రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ నప్పటికీ చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డుపడటం అంటే సామాజిక న్యాయానికి సహజ న్యాయానికి అడ్డుపడటమే అని అభిప్రాయపడినారు. బీసీ నాయకులు దారబోయిన సతీష్, సోమిడి ఆంజన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాదించే ప్రయత్నాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా రిజర్వేషన్ల సాదనకి సహకరించాలని డిమాండ్ చేసినారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లను కల్పించి తొమ్మిదో షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేసినారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ఎదునూరి రాజమోళి మాట్లాడుతూ రిజర్వేషన్ల సాదన కోసం అక్టోబర్ 18 న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్ కి రాజకీయ పార్టీలు, వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు సహకరించాలని విద్యార్థులు కార్మికులు, బీసీ సంఘాలు కుల సంఘాలు, ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. 18 న బంద్ లో భాగంగా బీసీ సంఘాల ఆద్వర్యంలో ఉదయం 10 గంటలకి అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం ఎరకు సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సోమిడి అంజన్ రావు, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, దామెరకొండ కొమరయ్య, చాపర్తి కుమార్ గాడ్గే, కేడల ప్రసాద్, వేణు చారి, డేనియల్, వినయ్ చారి, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

*పరకాల అక్టోబర్ 16 (ప్రభాత వార్త*

)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని వెల్లంపల్లి గ్రామం లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఇప్పటి వరకు నిర్మాణాపు పనులు పూర్తి అయినంత వరకు లబ్ధిదారులకు వాళ్ళ అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిమెంట్,ఇటుక, స్టీల్ ధరల్లో ఇబ్బందులు జరిగితే తన దృష్టికి



తీసుకురావాలని తెలిపారు. మండలంలోని 10 గ్రామాలలో శాసనసభ్యులు 285 కెటాయించగా ఇప్పటి వరకు వివిద దశలలో పనులు పూర్తి చేసిన 169 లబ్ధిదారులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు తెలిపారు. మిగిలిన వారు కూడా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు.ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు

## ప్రతిఒక్కరికీ సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

*పరకాల అక్టోబర్ 16 (ప్రభాత వార్త)*



ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరికీ సీపీఆర్‌పై అవగాహన ఉండాలని పరకాల మండల విద్యాధికారి డాక్టర్ స్వాతి పేర్కొన్నారు. సీపీఆర్‌పై అవగాహన వారోత్సవాల్లో భాగంగా పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్వాతి మాట్లాడుతూ.. ఈరోజుల్లో వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు సంభవిస్తోందన్నారు. ఆహార అలవాట్లు, శరీరానికి వ్యాయామం లేకపోవడం కారణంగా గుండె పోటు వచ్చే అవకాశాలున్నాయని ఆమె పేర్కొన్నారు. గుండెపోటు వచ్చిన వారికి సీపీఆర్ చేస్తే బాధితుడిని కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండీ సర్దార్, అధ్యాపకులు మహిపాల్ రెడ్డి, విద్యాసాగర్,ఆశా వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 100 ఫీట్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

*అక్టోబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



కే యూ సి 100 ఫీట్ రోడ్, సమ్మయ్య నగర్, తులసి బార్, ఇంజనీరింగ్ కాలనీ ప్రెసిడెన్సీ స్కూల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టాన్ని ఏర్పాటు చేయాలి అని సిపిఎం మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. గురువారం తులసి బార్ ఏరియాలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం వి. రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి. వీరన్న నాయక్ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కే యూ సి 100 ఫీట్ రోడ్ సెంట్రల్ లైటింగ్ సిస్టం గత మూడు సంవత్సరాల నుండి ఏర్పాటు చేయలేదు, హన్మకొండ పట్టణానికి అనేక కాలనీలకు వెళ్లడం కోసం ఈ రోడ్డు ఎప్పటికీ రద్దీగా ఉంటుంది, ఎక్కువ వెహికల్స్ రావడం వలన రాత్రి సమయంలో లైటింగ్ లేని కారణంగా ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారు. సమయ నగర్ ప్రాంత ప్రజలు సెంట్రల్ లైసెన్స్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని నిరాహార దీక్షలు రాస్తారోకోలు చేశారు. కానీ పాలకులు వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు చేయలేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు టి. వెంకన్న, రాధిక, రమేష్ చారి, ఇతర నాయకులు లాలు, సాంబయ్య, మంజుల, మానస, స్వప్న, సమ్మయ్య, వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సత్తా చాటిన



*రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 17 రాయపర్తి*

69వ (ఎస్ జి ఎఫ్) ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో క్రీడా పోటీలలో రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.అండర్ 14 విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న లాస్య నందిని, శ్రీమాన్య, సలోమి, లాస్య, లక్షీ ్మ ప్రసన్న విద్యార్థినిలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించారు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత,ఉపాధ్యాయ బృందం మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

## సీనియర్ రిపోర్టర్ కనుకుంట్ల సతీష్ కి పితృవియోగం

హసన్ పర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల సీనియర్ రిపోర్టర్(ఫోటోగ్రాఫర్) కనుకుంట్ల సతీష్ కి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి కనుకుంట్ల ముత్తయ్య గురువారం రోజున స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. దివంగత ముత్తయ్య మృతదేహాన్ని చివరి దర్శనార్థం స్వగృహంలో ఉంచగా, మండల వ్యాప్తంగా పత్రికా మిత్రులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు, బంధువులు, ఫోటోగ్రాఫర్లు కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మరణ వార్త తెలిసిన సహచర జర్నలిస్టులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు ముత్తయ్య సేవలను స్మరించారు. దివంగత కనుకుంట్ల ముత్తయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పరామర్శించిన వారిలో సీనియర్ విలేకరులు ఎలుక రాజు సదానందం, కాందారి అనిల్, వేల్పుల ఓదేలు, తాళ్లపల్లి సాయికుమార్, తంగళ్ళపల్లి సాంబమూర్తి, గడ్డం సంపత్, సయ్యద్ అహ్మద్, సందెల కిషోర్, దాడి చిరంజీవి, జక్కుల విజయ్ లతోపాటు స్థానిక నాయకులు కార్పొరేటర్ శివకుమార్, మీసం సురేందర్ రెడ్డి, పాపిశెట్టి శ్రీధర్, కనపర్తి కిరణ్, అరెల్లి వెంకటస్వామి, మీ సరికొండ సాంబయ్య, దీకొండ బిక్షపతి, డాన్స్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## కేయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల కేర్ టేకర్ గా డాక్టర్ చాగంటి శ్రీనివాస్ నియామకం

*అక్టోబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజనీరింగ్ కళాశాల కేర్ టేకర్ గా డాక్టర్ శాగంటి శ్రీనివాస్ ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు సూపర్ డెంట్ బి. వీరు నాయక్ గురువారం నియమించారు. శ్రీనివాస్ గతంలో దూర విద్యా కేంద్రం కేర్ టేకర్ గా రెండు పర్యాయాలు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాను పనిచేశారు. శ్రీనివాస్ దూర విద్యా కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా మూడుసార్లు గెలుపొందారు. ప్రస్తుతం దూరవిద్యా కేంద్రం అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. శ్రీనివాస్ నియామకం పట్ల ఇంజనీరింగ్ కళాశాల బోధనేతర సిబ్బంది సంజయ్, యాదగిరి, రాజేష్, తిరుమల్ సింగ్, సాయి, ఫిరోజ్, సుమన్, తాజ్, మధు తదితరులు శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతం చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటీ అక్టోబర్16 ప్రభాతవార్త**



వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. భవనంలోని సివిల్, ఎలక్ట్రికల్ పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ప్రతి అంతస్తు లోని నిర్మాణ స్తితి గతులను తెలుసుకొని, అట్టి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య పరికరముల అమరికను మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల తదితర గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖాధిపతులలో వారి శాఖలకు కేటాయించిన స్థలములో మార్పులు ఇతర అవసరాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో యం. జి. యం. హాస్పటల్ సూపరింటెండెంట్ కిషోర్, కెఎం సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్. ఎం. వోలు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్.!! బి డిపార్ట్మెంట్ ఇజనీర్లు, ఎల్ !! టి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ కమిషనర్

**వరంగల్ క్రైం అక్టోబర్ 16 ప్రభాతవార్త**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హన్మకొండ కరీంనగర్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై సీపీ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలు అభిమానాన్ని పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# మద్ది కాయల ఓంకార్ 17వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి

**గీసుగొండ అక్టోబర్ 16 ప్రభాతవార్త**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఖిఎం సి పి ఐ యు ఖివ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 17వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఓంకార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కమ్యూనిస్టు దిగ్గజం, ఉత్తమ పార్లమెంటు సభ్యులు, సాయుధ పోరాట యోధులు అమరజీవిగా నిలిచారాని కొనియాడారు. కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలిగా సాయుధ పోరాటంలో వారి తెగింపు మరుపురాని ఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. అయన రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ఓంకార్ 17వ వర్ధంతి సభ అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా వారి జ్ఞాపకార్థం నిర్మించిన మచ్చాపురం స్తూపం వద్ద నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ సభను జయప్రదం చేయడానికి ఎం సిపిఐ (యూ) కార్యకర్తలు, సానుభూతి పరులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, యువతి యువకులు పెద్ద ఎత్తున,పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో గీసుకొండ మండల పార్టీ కార్యదర్శి ఖికనకం సంధ్య ఖి సహాయ కార్యదర్శి గూడ సురేష్, పులి చేరు సుధాకర్, జక్కుల రాజు, బండి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకురాలు పై ఫిర్యాదు

**భీమదేవరపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త,:**



టిఆర్ఎస్ నాయకురాలపై కాంగ్రెస్ మహిళా నేతలు ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గురువారం రోజున మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప ఆధ్వర్యంలో మంత్రి పొన్నంప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతల గీతారెడ్డి పై మండల మహిళా కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్ లో కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలుకతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుహాసిని, మండలబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద, తదితరమహిళా నేతలు పాల్గొన్నారు

# అథ్లెటిక్స్ పరుగు పందెంలో విజేతలకు మెడల్స్ ప్రధానం

**వరంగల్ సిటీ అక్టోబర్ 16 ప్రభాతవార్త**



అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని జే ఎన్ ఎస్ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్స్ కాంపిటీషన్ 2025 క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లతో కలిసి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా అథ్లెటిక్స్ పరుగు పందెంలో విజయం సాధించిన విజేతలకు అతిథులు మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వరద రాజేశ్వరరావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అజీజ్ ఖాన్ జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ సీనియర్ అథ్లెట్ కిషన్ సి బి ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులపై కేసు నమోదు

**భీమదేవరపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త;**

ముల్కనూర్ యువకులపై కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై రాజు తెలిపారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం ముల్కనూర్ గ్రామ శివారులో ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తున్న సమాచారం మేరకు యువకుల దగ్గర నుండి ద్విచక్ర వాహనం, 500 విలువ గలిగిన రెండు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు




# బీసీ బందును విజయవంతం చేయండి



**భీమదేవరపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బీసీ బందును విజయవంతం చేయాలని బి సి ఐక్య నాయకులు పిలుపునిచ్చారు. గురువారం రోజున ముల్కనూర్అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య బీసీ నాయకులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రావలసినవక జనాభా నిష్పత్తి షెడ్యూల్ తొమ్మిదో చేర్చిప్రకారం 42 శాతం బీసీలకు దక్కాలని బీసీలకు రావాల్సిన మాటలు నిరక్ష ్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18న జరిగే బందును వర్తక ,వాణిజ్య యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, ఆదరి రవీందర్, ఆదరి శ్రీనివాస్, మండల సురేందర్, అప్పని బిక్షపతి, మాచర్ల సదానందం, దస్తరి కిషోర్, కాలేరు శ్రావణ్, నగర బోయిన నాగరాజు, ఆదరి రమేష్, అలుగుసంపత్, బోడ బాలరాజు, తిరుపతి , పాల్గొన్నారు

# అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

**భీమదేవరపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



మంత్రి పొన్నంపై అనుచిత వాక్యాలు చేసిన వారి పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ లో మంత్రి పొన్నంప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు టిఆర్ఎస్ నాయకురాలు గీతారెడ్డి, ఎగిడిలక్ష ్మణ్ పైముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఎస్సై రాజుకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సదానందం, డబ్బా శంకర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, చాగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ధనమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**వరంగల్ సిటీ అక్టోబర్16 ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ లోని ధన మైసమ్మ ఆలయంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలయ ప్రెసిడెంట్ తోట బాబన్న దంపతులు కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అశ్వయుజ మాసం చివరి మంగళవారం పూరస్కరించుకుని ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ప్రతాపరుద్రుని పాలనలో స్నానాలకోసం మెట్ల బావి నిర్మించినట్లు ప్రచారం. రుద్రమదేవి పాలనలో యుద్ధానికి వెళ్లేముందు బలులు ఇచ్చే ఆనవాయితీ ఉన్నట్టు చరిత్ర చెబుతోంది. అదే విధానాన్ని ప్రస్తుతం కొద్ది మేరకు మార్పులతో భక్తులు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, వడ్డె కోటేశ్వర్ రావు, వడ్డె కళావతి, సెంట్రింగ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐకే నేరుగా పత్తి విక్రయించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతుధర పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బెన్షలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జీన్నింగ్ మిల్ యాజమాన్యం తో గురువారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,26,119.35ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని, 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారన్నారు.మొత్తం జిల్లాలో 15పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.అతిత్వరగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ప్లాన్ చేయాలన్నారు.ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగుచర్యలు తీసుకోవాలన్నారు.పత్తికొనుగోలు కేంద్రాలను మనిటరింగ్ చేసేందుకు ఏఎంసీ లాల వారీగా లోకల్ కమిటీలను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు. లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు.సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాకశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం పత్తిమద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంబికాసోని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, ఎన్‌పీడీసీఎల్ డీఈ గణేష్, ట్రాన్స్పోర్ట్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి కాటన్ పర్చేసింగ్ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతిరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులు జీవన్ కుమార్, భాస్కర్, జీన్నింగ్ మిల్ యజమానులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమంపట్ల చిత్తశుద్ధిలేని డీటీడీఓను సస్పెండ్‌చేయాలి

## - కలెక్టరేట్ కార్యాలయంలో వినతి

*జనగామ టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో గిరిజన సంక్షేమ హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులపట్ల చిత్తశుద్ధిలేని గిరిజన సంక్షేమశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి ప్రేమకళ ను సస్పెండ్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం పూర్వ జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్ కోరారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం చందునాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో అనునిత్యం సందర్శించడంలో విద్యార్థుల బాగోగులను పట్టించుకోవడంలో విద్యార్థులకు నాణ్యమైన మెనూ పాటించే విధంగా ప్రభుత్వం ఇస్తున్న వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధిలేదన్నారు. జిల్లాలో నాలుగు గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయని వీటిలో సుమారు 800మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వాటికి రెగ్యులర్ స్కూల్ అసిస్టెంట్, ఎస్జిటి ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. అనేక సందర్భాలలో చేసిన పోరాటాల ఫలితంగా జిల్లాలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలు అవుతున్నప్పటికీ భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు తిండికోసం హాస్టల్లో ఉంటున్నారు.. చదువు కోసం కాదన్నట్టు గిరిజన విద్యార్థులపట్ల శ్రద్ధ లేదని విమర్శించారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో ఉన్న రెగ్యులర్ ఉపాధ్యాయులను తమ ఇష్టారీతిన పై అధికారులు చెప్పారనేపేరుతో ఇబ్బడిముబ్బడిగా డిప్యూటేషన్లు ఇస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలాగే సంక్షేమ హాస్టల్లో ఉన్న వార్డెన్లు తమ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నా పై అధికారులు చూసుకుంటే సరిపోతుందిలే అన్న పేరుతో అక్రమ సంపాదనగా అధికారి చెలమణి అవుతున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కూడా జరిగే ప్రజావాణి కి కూడా తూతూ మంత్రంగా హాజరవుతూ ఉన్నారని, అందుకుగాను జనగామ జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం ఏర్పాటుచేసి గిరిజన విద్యార్థుల గిరిజన ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం చర్యలు తీసుకోవాలని, అవినీతి అక్రమాలకు పాల్పడే గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారులు సస్పెండ్ చేయాలని కోరారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



# డా.జేరిపోతుల పరశురాములుకు అబ్దుల్‌కలాం జాతీయ అవార్డు

*జనగామ కల్చరల్, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

హైదరాబాద్ రవీంద్రభారతిలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురాములు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అబ్దుల్‌కలాం జాతీయ ఐకాన్ అవార్డు ను రిటైర్డ్ జడ్జి యన్.మాల్యాద్రి, అడిషనల్ డీసీపీ రాందాస్ తేలావత్, హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ పరమేశ్వరి, మీనగ గోపి బోయ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి మాల్యాద్రి మాట్లాడుతూ జేరిపోతుల పరశురాములు విద్యార్థిదశ నుండి విద్యార్థి, యువజన, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షునిగా కళావేదిక అభివృద్ధి సేవ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో అవార్డులను అందుకున్నారన్నారు. ఇప్పుడు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధనసమితి జాతీయ అధ్యక్షునిగా ఉద్యమం అభినందనీయం అని, ఆర్బీఐ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్నందున పరుశరాములుకు అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పరుశరాములు మాట్లాడుతూ అవార్డు ఇచ్చి సమాజంపట్ల నాకు ఎంతో బాధ్యతను పెంచిందని, అంబేద్కర్ ఆశయ సాధన, సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

*తరిగొప్పుల, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలపరిధిలోని అబ్దుల్ నాగారం, అక్కరాజుపల్లి, పోతారం గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపి), మహిళాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుసంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పండించిన పంటను ప్రభుత్వాధీన ఐకేపి కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, నాయకులు అర్జుల సంపత్‌రెడ్డి, బీరెడ్డి జార్జ్‌రెడ్డి, తాళ్లపెల్లి అనితారాజేశ్వర్ గౌడ్, జొన్నగోని సుదర్శన్, ముద్దసాని వెంకట్ రెడ్డి, చెన్నూరి సంజీవ, భూక్య జుమ్లాల్, భూస యాదగిరి, భాషబోయిన రాజు, భోగ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

# దళారులను ఆశ్రయించవద్దు..

*నర్మెట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

రైతులు శ్రమించి పండించిన ధాన్యంను దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. నర్మెట మండలంలోని హనుమంతపురం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. వెల్దండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మరోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ మొహసిన్ ముజుతాబా, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటేష్, వైస్ చైర్మన్ కిమిడి జీవన్‌రెడ్డి, ఏవో కరుణాకర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి నూరుద్దీన్, ఏపిఎం ప్రమీల, ఏఈవోలు జగదీష్, అనిత, టిఆర్ఎస్–కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తేజావత్ గోవర్ధన్, రాజమైన లక్ష్మీనారాయణ, చింతకింది సురేష్, దేవలపల్లి భాగ్యలక్ష్మీ, ఎండి.గౌస్, వంగ భూపాల్‌రెడ్డి, ఏసర్ల అంజయ్య, ధారావత్ లక్ష్మీ, నీరటి సుధాకర్, తీగుళ్ల భూపతి, వలబోజు శ్రీనివాస్, పరిధిల యాదయ్య, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, హమాలీ సంఘాల నాయకులు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.



# కనీస సౌకర్యాలు కల్పించాలని ధర్నా

*బచ్చన్నపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

ఐదు సంవత్సరాలుగా నివసిస్తున్న నిరుపేద గుడిసె వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం బచ్చన్నపేట మండలకమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యంనగర్ కాలనీ నుండి ర్యాలీ నిర్వహించి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి మాట్లాడుతూ కనీస సౌకర్యాలు పేదలకు అందకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కనీస సౌకర్యాలు వెంటనే కల్పించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం గుడిసె వాసులు స్థానిక తహసీల్దార్‌కు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకమిటీ సభ్యులు పర్వతం నర్సింహులు, నాయకులు పొన్నాల రాజవ్వ, తాడూరి వెంకటమ్మ, చొక్కాం సులోచన, కిష్టయ్య చంద్రం, కస్తూరి సిద్ధులు బాలరాజు, గంధమల నరసింహస్వామి, రాళ్ల బండి కనకాచారి, గంధ మల్ల మనోహర్, సుహాసిని మురళీకృష్ణ, గిరిజన సంఘం జిల్లా నాయకులు సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# 18న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయండి

**-బీసీ రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలి**

**-వరంగల్ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్**

నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఈ నెల 18న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్‌లో రాజకీయ పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని పిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ లు బీసీ సంఘం, బీసీ కుల సంఘాలతో కలిసి నర్సంపేట పట్టణంలోని అమరవీరుల జంక్షన్ లో తెలంగాణ బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 18న జరిగే రిజర్వేషన్ల బంద్ కు వరంగల్ జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు అన్ని మండలాల్లోని



విద్య సంస్థలు వ్యాపార వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ తెలంగాణ బందు ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు బీసీలకు జరుగుతున్న అన్యాయాలు అన్యాయాన్ని దేశానికి వినిపించడమే ఈ బందు చేయాల్సి వస్తుందని బిసి లకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను అగ్రకులాలు కోర్టులను వేదికగా చేసుకొని అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బీసీ నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమంలో బీసీల ఆత్మగౌరవాన్ని అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను బీసీల రిజర్వేషన్లను తగ్గించారని కుట్రలు చేస్తున్న వాళ్లకు బీస్ బుద్ధి చెప్పేలా బీసీల ఉద్యమించే సమయం ఆసన్నమైనదని హెచ్చరించారు. ఈ బందుకు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి ముదిరాజ్. జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ నాయకులు, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ నాయకులు, రజక సంఘం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, బీసీ సీనియర్ నాయకులు రామగోని సుధాకర్ గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, బీసీ సంఘం నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, మేడి చిన్న సంతోష్ గౌడ్, చెన్నారావుపేట మహిళా మండల అధ్యక్షురాలు బండి విజయ, విశ్వబ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షులు గాండ్లోజు సురేందర్ చారి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు గంగపుత్ర గుంటి సంజీవ, మైస కుమారస్వామి, పెరిక సంఘం నాయకులు కక్కుర్తి రమేష్, వడ్డెర సంఘం నాయకులు ఒర్సు సాంబయ్య, ఒర్సు రాజేందర్, రజక సంఘం నాయకులు మామిడాల నరసయ్య రాయరాకుల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొలన కొండ రవి, కుండె భద్రయ్య కురుమ, గోపగాని వేణు గౌడ్ లతో పాటు వివిధ కుల సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

**-సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ**

చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా వ్యాదుల భారీన పడకుండా ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించడవచ్చని సిడిపివో మధురిమ, డా.సరోజలు అన్నారు. గురువారం పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ చెన్నారావుపేట, తిమ్మరాయనపాడ్ సెక్టార్ సూపర్వైజర్లు రాధా, పారిజాతం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమాట్లాడుతూ పోషణ మాసంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలో బాలింతలు, కిశోర బాలికలు, చిన్నపిల్లలు ప్రోటీన్స్,విటమిన్లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పై అవగాహన పరిచారు. ఐరన్ అధికంగా ఉండే




ఆహారపదార్థాలను సమృద్ధిగా తీసుకోవాలని తెలిపారు. స్త్రీల రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సరైన పోషణకహారం తీసుకోవడం స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా,మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారాలు అధికంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినెటర్స్ శ్రీలత,అనిత, ఐకెపి సభ్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యతో విద్యార్థులకు పూర్తి అవగాహన

చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

డిజిటల్ విద్య విదానం ద్వారా విద్యార్థులకు పాఠ్యంశాలపై పూర్తి అవగాహన పెంపొందుతుందని ఎంఈవో సరల, పాపమ్మలు అన్నారు. మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయుల డిజిటల్ విద్య శిక్షణ గురువారంతో ముగిసింది. ఉపాధ్యాయులకు ఆధునిక డిజిటల్ బోధన పద్ధతులు, ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల వినియోగం, సాంకేతిక విద్యా పద్ధతులపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు డిజిటల్ పద్ధతులను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల నేర్చుకునే విధానం మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమనికి అతిధ్యం



ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యనికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల జాయింట్ సెక్రటరీ టీవీఆర్ఎన్ రెడ్డి ఉపాధ్యాయులను అభినందిస్తూ, భవిష్యత్తు విద్య డిజిటల్ రూపంలో ఉండనుందని, అందుకు తగిన నైపుణ్యాలు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గీసుకొండ, దుగ్గొండి, నర్సంపేట, చెన్నరావుపేట, ఖానాపూర్, నెక్కొండ, పర్వతగిరి లో 6 నుండి 9 వ తరగతిలో బోధించే స్కూల్ అసిస్టెంట్ ఫీజికల్ సైన్స్, గణిత శాస్త్రం ఉపాధ్యాయలు ప్రభుత్వ, తెలంగాణ రెసిడెంటిషల్ సొసైటీ పాఠశాల, కెజీబివి పాఠశాల ఉపాధ్యాయులు సుమారు 220 శిక్షణ పొందినట్లు తెలిపారు.

## నర్సంపేట వార్త

# సీసీ శోభారాణిని సన్మానించిన గ్రామైక్య సంఘాల మహిళలు

నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని మాదన్నపేట గ్రామైక్య సంఘాల మహిళలు మాదన్నపేట స్నేహ, శ్రీవిద్య గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వివోఏలు ఆదర్శ మండల సమైక్య సిసి కిస్టోజు శోభారాణిని సన్మానించారు. వీవో అధ్యక్షురాలు అల్లం అరుణ, మొలుగూరి మమతల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాలు గ్రామ సంఘాల మహిళలకు ఎన్నో సేవలు అందించి బ్యాంకు లింకేజీ శ్రీనిధి ద్వారా అప్పులు ఇప్పించి ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపిస్తూ మహిళలకు భరోసనందిస్తూ గతంలో కంటేఉ ఇప్పుడు రెండు గ్రామ సంఘాలను ఒక కోటి టర్నవర్ చేపించి అభివృద్ధి పథంలో తీసుకొచ్చిన సీసీ మంచిక మారుపేరుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ఝాన్సీ, సీసీ పద్మ, వీవోఏలు శ్రీను, స్వరూప సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిక వ్యాదులపై సమావేశం

దుగ్గొండి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాదులు, ఎన్‌సిడిపై సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్, క్యాన్సర్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. మాత శిశు సంరక్షణ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షయ రోగులను గుర్తించి మందులు అందించాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేసే విధంగా చేయాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, పృథ్వీరాజ్, దుర్గారాణి, వనమాల, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్‌నర్సు జ్యోతి, ఎల్టీ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, పూజిత, బుజ్జమ్మ, ప్రభావతి, కోమల, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

# ముగిసిన జయముఖి విద్యార్థుల ఆశాకిరణ్ ప్రాజెక్టు

చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఐఈఈఈ విభాగం విద్యార్థులు అమీనాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'ఆశాకిరణ్' ప్రాజెక్టు గురువారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.వీ.జానకి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానవత సాంకేతికతల పట్ల అవగాహన కల్పించడం, సాంకేతికి విజ్ఞానాన్ని సామాజాభివృద్ధికి ఉపయోగించే దిశగా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగగా వర్క్‌షాప్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వర్క్‌షాప్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్.సంధ్యారాణి, ఐఈఈఈ జయముఖి స్టేడెంట్ బ్రాంచ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# వెంకటేశ్వర స్వామి జాతర పనులను త్వరగా పూర్తి చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ తో కలిసి జాతర పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

రేగొండ అక్టోబర్ 16 ప్రభాతవార్త :

శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర పనులను త్వరగా పూర్తిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని తిరుమలగిరి శివారు లో ఉన్న వెంకటేశ్వర స్వామి జాతర పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుద్ధం, రవాణా, పార్కింగ్, విద్యుత్తు, వైద్య సేవలు తదితర అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్స వాల ఏర్పాట్లపై అధికారులు వివరాలు తెలియజేశారు. అధికారులు పరస్పర సహకారంతో జాతరను విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువ రైతు మృతి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



విద్యుత్ ఘాతంతో యువరైతు మృతిచెందిన సంఘటన భూపాలపల్లి మండల అటవీ గ్రామమైన ఆజం నగర్ లో చోటుచేసుకుంది . గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కారుకూరి తిరుపతి(25) తన పొలం వద్ద కు నీళ్లు పెట్టడానికి ఉదయం వెళ్ళాడు. ఈ క్రమంలో మోటార్ వద్ద ఉన్న వైర్ ఫెయిల్ అవడంతో విద్యుత్ ఘాతానికి గురై యువరైతు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య 18 నెలల కొడుకు ఉన్నట్లు తెలిసింది. యువకుడు మృతి తో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## టిఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీ ల ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి, జయశంకర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశానుసారం, టిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో వార్డ్ కమిటీలని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.16 వ వార్డ్ అధ్యక్షులుగా చెన్నే సంపత్, 17 వ వార్డ్ అధ్యక్షులుగా వంగాల మోహన చారి, 29 వ వార్డ్ అధ్యక్షులుగా బెళ్ళం ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్, మాజీ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, ప్రధాన కార్యదర్శి బీబీ చారి, మహిళా అధ్యక్షురాలు మదాసి తిరుపతమ్మ, మాజీ కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ వజ్రమని, మాజీ జడ్పీటీసీ సభ్యులు లట్ట రాజబాబు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కరీం, సీనియర్ నాయకులు గురిజాల శ్రీనివాస్ బాబర్, పోలవేణి అశోక్, ట్ర్ఙీ సెల్ అధ్యక్షులు బాలరాజు గౌడ్ ,టీబీజీకేఎస్ నాయకులు దేవరకొండ మధు, ఆయా వార్డ్స్ కి సంబందించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూపాలపల్లి లో పర్యటించిన ఎమ్మెల్సీ సిరికొండ

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించారు. జిల్లా కేంద్రంలో ని ఆచార్య జయశంకర్ ఉద్యానవనం లో మార్నింగ్ వాక్ చేసే క్రమంలో పలువురితో మాట్లాడారు. కొంతమంది పార్కులో సౌకర్యాలు లేకుండా పోయాయని ఎమ్మెల్సీ సిరికొండ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సింగరేణి జనరల్ మేనేజర్ కు ఫోను చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం పారిశుద్ధ కార్మికులు పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు టీ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటుతోపాటు అభివృద్ధిలో తాను ఎంతో కీలకంగా వ్యవహరించాలని మునుముందు అభివృద్ధి కోసం పనిచేస్తానని వెల్లడించారు.



## కారుణ్య నియమకాలు ఎత్తివేసే కుట్రలో సింగరేణి యాజమాన్యం

భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త



సింగరేణి లో కారుణ్య నియమకాలు ఎత్తివేసే కుట్రలో భాగంగానే సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించక పోవడం జరుగుతుందనీ, వెంటనే మెడికల్ బోర్డును నిర్వహించాలని ఎఐఎఫ్టియు నాయకులు చంద్రగిరి శంకర్ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సింగరేణి ఎన్నికల్లో వాగ్దానాలు చేసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ, వారి సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తు,ఇచ్చిన వాగ్దానాలు వాగ్దానాలుగానే మిగిలిపోయయని,పూర్తిస్థాయిలో మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, ఇంటర్వ్యూలు, మెడికల్ పూర్తయిన డిపెండెంట్ లు 400 మందికి వీటీసీలకు పంపడం లేదని పేర్కొన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కొందరు కార్మికుల పిల్లలకు నేమ్ రిమూవల్ చేసినా కానీ ఇంటర్వ్యూలు నిర్వహించడం లేదని పేర్కొన్నారు. తక్షణమే మెడికల్ బోర్డు నెల నెల నిర్వహించాలని, మెడికల్ అన్ ఫిట్ అయ్యి ఉద్యోగాల కోసం వెయిట్ చేస్తున్న డిపెండెంట్ లకు ఒకేసారి ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని, విజిలెన్స్ పేరు మీద ఆగిన డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని, సింగరేణిలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఎత్తివేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, సింగరేణి సంస్థను సింగరేణికే వేలం పాట లేకుండా ఇవ్వాలని, కార్మికులకు సొంత ఇంటి కల అమలు చేయాలని, మారుపేరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, ఒసిపీ లను నిలిపివేసి భూగర్భ గనులను నిర్మించాలని, గైర్హాజర్ పేరుతో డిస్మిస్ చేసే విధానాన్ని నిలిపివేయాలని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇప్పటికైనా గెలిచిన కార్మిక సంఘాలు ఇచ్చిన హామీలను అపరిష్కృతంగా ఉన్న సమస్యలను అమలు చేయాలని ఎఐఎఫ్టియు నాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

## మిస్టర్ కూల్ ఇండియా టైటిల్ విన్నర్ శ్రీనివాస్ రెడ్డి

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



నాగపూర్ లో జరుగుతున్న కూలి ఇండియా ఇంటర్ కంపెనీ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ బాడీ లిఫ్టింగ్ పోటీలలో సింగరేణి సంస్థ చెందినా వారు అనేక పథకాలను సాధించారు. సింగరేణి సంస్థ తరఫున కోల్ ఇండియాలో పోటీపడిన భూపాల్ పల్లి ఏరియాకు చెందిన కేటీకే 6 గనికి చెందిన ఎస్ శ్రీనివాస్ రెడ్డి మిస్టర్ కూల్ ఇండియా టైటిల్ విన్నర్ గా నిలిచారు. భూపాలపల్లి ఏరియాకి చెందిన కోల్ కట్టర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి బాడీ బిల్డింగ్ లో 85 కేజీల విభాగంలో బంగారు పతకమును మీర్జా యాసిన్ బేగ్ పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకము ను అదేవిధంగా 59 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. భూపాల్ పల్లి ఏరియా చెందిన డిఅనుష మహిళలు విభాగంలో 69 కేజీల భాగంలో వెండి పతకాన్ని సాధించారు. భూపాలపల్లి ఏరియాకి చెందిన కార్మికులు కోల్ ఇండియాలో పథకాలు సాధించడం పట్ల జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి తదితరులు అభినందనలు తెలిపారు.

## సత్యం గెలుస్తుందనే నమ్మకం ప్రపంచానికి అందించిన గొప్ప గ్రంథం భగవద్గీత

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంతెన సత్యనారాయణ రాజు ప్రకృతి వైద్యశాల విజయవాడలో ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వారికి భగవద్గీత పుస్తకాలను మరియు శ్రీకృష్ణ జపమంత్ర బ్యాగును జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మానవుల మనసు ప్రశాంతత కోసం జీవన సత్యాలు, ధర్మక్షేమ సమాజం కోసం ఎప్పుడూ ధర్మం గెలుస్తుందనే సత్యం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప గ్రంథం భగవద్గీత అన్నారు. మరికొంత మంది ప్రముఖులు అంతర్జాతీయ యోగా గురువు, అంతర్జాతీయ మోటివేటర్, కౌన్సిలర్ అనేక ప్రపంచ దేశాలలో యోగా ప్రాముఖ్యతను భారతీయ యోగా విశిష్టతను వ్యాప్తి చేస్తున్న లాంబ గ్రూప్ కంపెనీ యజమాని డాక్టర్ లంబాను కలవడం జరిగిందని, ఈ సందర్భంగా డాక్టర్ లంబా మాట్లాడుతూ అన్ని రోగాల నివారణకు యోగా చేయడం ఒక్కటే అత్యుత్తమైన వైద్యం అని అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా యోగాలో ప్రకృతి వైద్య విధానంలో 20 డిగ్రీలను పూర్తి చేసి తెలుగు రాష్ట్రంలోనే కాక దేశంలోనే ప్రముఖ యోగా గురువు డాక్టర్ బైరి శ్రీనివాస్ ను గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ బైరి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి యోగా బోధిస్తున్నారు. మరియు వారికి శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వైద్యశాస్త్రంలో మరొక ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.లక్షలాదిమందికి పునర్జన్మనిస్తున్న ప్రకృతి వైద్య దేవుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనేక పేద కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని, దాదాపుగా 40 సంవత్సరాలుగా ప్రకృతి వైద్య విధానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకొచ్చి, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల వ్యాప్తికి కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ బైరి శ్రీనివాస్ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులచే యోగా చేయించినారన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ వైద్యులు డాక్టర్ మనోజ్ గాదర మరియు మానసిక వైద్య నిపుణురాలు అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించి అనేకమంది జీవితాలలో వెలుగు నింపిన డాక్టర్ వైశాలిని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.



# సీపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో సీపిఆర్ ద్వారా పునర్జన్మ ప్రసాదించవచ్చని సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సౌజన్యంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ లయ తప్పిన గుండెను తిరిగి పనిచేయించుటకు అవలంభిస్తున్న ఈ పద్ధతి అద్భుతమైందన్నారు. ఈ విధానంలో అనేకమందికి ఆగిపోయిన గుండెను తిరిగి గాడిలో పెట్టడం గురించి మనం వింటున్నామని,




ఈ విధానంపై న్యాయశాఖ ఉద్యోగులు, న్యాయవాదులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్‌కు ప్రత్యక్ష పద్ధతిలో అవగాహన కల్పించడం మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్16,ప్రభాతవార్త:



సైబర్ నేరాల పట్ల బాల బాలికలందరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులు, గృహిణులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు ఎక్కువగా ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇతర ఆన్‌లైన్ గేమ్స్, వాట్సప్ వీడియో కాల్స్ ద్వారా మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు నేరాల పట్ల తల్లిదండ్రులకు, పెద్దలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్‌చేసి స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, 150మంది విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్‌స్థాయికి ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

బయ్యారం, అక్టోబర్16,ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండలస్థాయి ఆటల పోటీలలో ఈ నెల 14,15తేదీల్లో బయ్యారం మండలకేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన క్రీడల్లో ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి అండర్ 14,17 వాలీబాల్ పోటీల్లో మొదటిస్థానం, అండర్14కబడ్డీ పోటీలలో ద్వితీయస్థానం, అండర్ 14ఖోఖో పోటీల్లో ద్వితీయస్థానం సాధించి జోనల్‌స్థాయికి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బానోత్ వాలు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆశ్రమపాఠశాల ప్రధానో పాధ్యాయులు శోభన్‌బాబు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జోనల్‌స్థాయి క్రీడలను జయప్రదం చేయాలి

గార్ల, అక్టోబర్16,ప్రభాతవార్త: గార్ల మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 17,18తేదీల్లో నిర్వహించనున్న జోనల్‌స్థాయి క్రీడలను జయప్రదం చేయాలని జోనల్ సెక్రటరీ గుగులోతు శ్రీను అన్నారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోనల్‌స్థాయి పరిధిలో గార్ల, బయ్యారం, మహబూబాబాద్ గత మండలస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనాలని సూచించారు. ఈ నెల 17న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలు సీనియర్ విభాగం అండర్ 14, 17, ఈ నెల 18న నిర్వహించే పోటీల్లో అండర్ 14,17 బాలికలు సరైన సమయంలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెచ్.ఎం శీలంశెట్టి వెంకటేశ్వర్లు, శివ, జ్యోతి, పద్మ, హరినాయక్, శంకర్‌నాయక్, శేఖర్, బుచ్చు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



## కుల సంఘానికి వంట సామాగ్రి బహుకరణ

చిన్నగూడూరు, అక్టోబర్16,ప్రభాతవార్త:



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ గౌడ సంఘానికి గండి సాయిమల్లు జ్ఞాపకార్థం వారి కుమార్తెలు భూపతి యాకమ్మ, కొయ్యల సూరమ్మ రూ.10వేల విలువైన వంట పాత్రలు బహుకరించారు. ఈ సందర్భంగా గౌడ సలహాదారులు భర్తపురం కొమిరెల్లి మాట్లాడుతూ ఇలాంటి ఆలోచన చేసి వంటపాత్రలు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అందరు కూడా సంఘానికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అధ్యక్షులు భర్తపురం రమేష్, సుధాకర్, వెంకన్న, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీను, అంబరీష, మురళి, యాకన్న, నవీన్, నరేష్, రంజిత్, సునిల్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశీలన కమిటీల పేరుతో డిఈఓ, ఎంఈవో పోస్టుల భర్తీ

చిన్నగూడూరు, అక్టోబర్16,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రొగ్రెసివ్ ఫెడరేషన్ చిన్నగూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణలో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అనంతరం గుండంరాజుపల్లిలో జరిగిన సబ్‌కమిటీలో జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఖాళీగా ఉన్న ఎంఈవో, డిప్యూటీ ఈవో, డిఈఓ పోస్టులను భర్తీచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి పోస్టులను భర్తీచేయకుండా పాఠశాలల్లో బోధిస్తున్న రెండుశాతం ఉపాధ్యాయులను పాఠశాలల తనిఖీ కోసం వినియోగించుకోవడం వలన అంతర్గత సమస్యలు తలెత్తి వ్యవస్థ మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందన్నారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకట్రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెంకయ్య, కృష్ణ, ఉస్మాన్ పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు సీపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మద్దతు

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్16,ప్రభాతవార్త: బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నందున నిరసనగా జీవో నెంబర్ 9ఆర్డినెన్స్‌పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ తెలంగాణలోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈ నెల 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడంతో ఈ బంద్‌కు సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి అశోకన్న వర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీసీల న్యాయపరమైన డిమాండ్‌తో 18న జరిగే బంద్‌కు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు బంద్‌ను పాటించి విజయవంతం చేయాలని కోరారు.

## ఐఎంఎల్, పాలసీ అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ప్రవీణ్‌కుమార్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఐఎంఎల్, పాలసీ అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి, భిక్షపతి, అశోక్‌లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఐఎంఎల్, పాలసీ- 2025-27 ద్వారా మద్యం దుకాణాల లైసెన్స్‌లకు సంబంధించి సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18వరకు జిల్లాలోని 61షాపుల కోసం గెజిట్ ద్వారా ధరఖాస్తులను కోరడం జరిగిందని ఇప్పటి వరకు 243ధరఖాస్తులు వచ్చాయని, ఇంకా రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నందున ధరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిన తర్వాత అక్టోబర్ 23న పట్టణంలోని ఎ.బి ఫంక్షన్ హాల్లో ఉదయం 11గంటలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు.

## ఆహారం అందరి హక్కు

బయ్యారం, అక్టోబర్16,ప్రభాతవార్త:



గాలి,నీరు తర్వాత ఆహారం మూడవ అత్యంత ప్రాథమిక మానవ అవసరమని సూరం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మెరుగైన జీవితం, మంచి భవిష్యత్తుకి ఆహార హక్కు అనే థీమ్‌తో ప్రతి ఏడాది ప్రపంచ ఆహార దినోత్సవాన్ని అక్టోబర్ 16న నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిదని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆహారం, జీవితం, స్వేచ్ఛ, పని, విద్య వంటి హక్కులు ఉండాల్సిందేనని అన్నారు. జనాభా కంటే ఎక్కువమందికి తగినంత ఆహారాన్ని రైతులు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ ఎంతోమంది ఆకలితో కటకటలాడుతున్నారన్నారు. వాతావరణ మార్పులు, సంఘర్షణలు, ఆర్థిక మాంద్యం, అసమానత తదితర కారణాలతో ఎంతోమంది ఆకలితో బాధపడుతున్నారని ఎవరు కూడా ఆహారాన్ని వృధా చెయ్యెద్దని ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి ప్రజలకు సూచించారు.

## కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థికి ప్రథమ స్థానం...

*తొర్రూరు అక్టోబర్ 16 ప్రభాతవా*

జాతీయస్థాయి కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బానోత్ నివేదిత ప్రథమ స్థానం సాధించిందని



పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం పాఠశాలలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావుతో కలిసి విద్యార్థినికి శాలువులతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న రవీంద్ర భారతిలో నిర్వహించిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని నివేదిత బహుమతి సాధించిందన్నారు. ఈ బహుమతిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. నివేదితను ప్రోత్సహించి జాతీయ,రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి....

*తొర్రూరు అక్టోబర్ 16 ప్రభాతవా*

ల్తయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య కోరారు.గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం



సందర్భంగా ఆహార ధాన్యాలను పండించేందుకు నిత్యం పంట పొలాలలో శ్రమించే రైతులకు టీ షర్ట్ లు, టవల్స్ ఇచ్చి సన్మానించారు.పిఆర్సి లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా హమాలి కార్మికులకు టవల్స్ అందించి,చింతలపల్లి రోడ్డులో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా కుమ్మరి కుంట్ల పాఠశాలలో విద్యార్థులు గ్రౌండ్లో కూర్చోడానికి రెండు టార్పలిన్లను అందించి,వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్సి లయన్ దామర సరేష్, క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, ఫాస్ట్ సెక్రటరీ తిమ్మి రమేష్, ఓమ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు సేవించి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి

*ఇనుగుర్తి అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మద్యానికి బానిసై విశ్రాంత ఆర్మీ ఉద్యోగి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే ఎస్సై జి కరుణాకర్ తెలిపిన కథణం ప్రకారం మండల కేంద్రానికి చెందిన సంఘం సారయ్య అను వ్యక్తి ఆర్మీ ఉద్యోగం నుండి పదవి విరమణ పొంది ఇంటి వద్ద ఉంటున్నాడని గత



కొంతకాలంగా మద్యానికి అలవాటు పడి ఆరోగ్యం క్షీ ణించడంతో మద్యం సేవించవద్దు అని కుటుంబ సభ్యులు వారించడంతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం గడ్డి మందు సేవించాడని చికిత్స పొందుతూ ఏరియా ఆసుపత్రిలో మృతి చెందాడని మృతుడి కుమారుడు సంఘం రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఊరు మనదే బడి మనదే

*ఇనుగుర్తి అక్టోబర్ 16 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువును అభ్యసిస్తున్న బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులకు విద్యావ్యవస్థలో సరియైన తరగతి గదులు లేకపోవడం జిల్లా మండలాలలో తరచూ ఎక్కడో ఒకచోట చూస్తున్న నేపథ్యంలో వినూత్నంగా



ఆలోచనతో మంచి చేయాలన్న ఆలోచన ఉంటే మనకు తెలియకుండానే నలుగురి సహాయం అందుతుంది శిథిలావస్థలో ఉన్న ఆ ఊరి ప్రభుత్వ పాఠశాలను బాగు చేయాలన్న ఆ ఊరి ఆలోచనకు ఇంటికి వంద బడికి చందా, మనబడిని మనమే బాగు చేసుకోవాలనే ఆలోచనతో గ్రామ ప్రజల సహకారం కూడా తోడయింది వివరాలలోకి వెళితే మండలం కేంద్రం ఇనుగుర్తి లో గత కొన్ని సంవత్సరాలుగా విద్యనందిస్తున్న పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది గ్రామ ప్రజలు బడి బాగుంటేనే ఊరు బాగుంటుంది ఊరు మనదే పడి మనదే అని గ్రామస్థాయి సమావేశం గురువారం ఏర్పాటు చేసుకున్నారు గ్రామ ప్రజలు అందరూ బడి బాగోగుల కోసం మరియు బడి బయట పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం కోసం గ్రామ విద్యాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకున్నారు వందేమాతరం వ్యవస్థాపకుడు టీ. రవీందర్ రావు ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్ గా మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, కో కన్వీనర్ గంజి రాజేందర్ రెడ్డిని ముఖ్య సలహాదారులుగా వద్దిరాజు కిషన్,దేవేందర్,గంజి జితేందర్ రెడ్డి,గంజి శ్రీనివాస్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు అలాగే పాఠశాలలోని 1 నుండి 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు విద్యావ్యవస్థలో ఏర్పడే సమస్యలు,మోలిక సదుపాయాలు, పై చదువుల కోసం ఉపయోగపడేలా తరగతులవారీగా కరస్పాండెంట్లను ఏర్పాటు చేశారు అదేవిధంగా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో విద్యావ్యవస్థలో ఎలాంటి ఆకంటాలు రాకుండా మండల కేంద్రానికి చెం

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి : డిఎంఅండ్ఎచ్ఓ

*నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త*

సీజనల్ వ్యాదులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,అస్పత్రిలో కాన్పుల సంఖ్యను పెంచేందుకు కృషిచేయాలని డిఎంఎచ్ఓ రవి రాథోడ్ సూచించారు.గురువారం మండల కేంద్రంలోని పిఎచ్సీ డిఎంఎచ్ఓ సందర్శించారు.ఈ సందర్భంగా స్దానిక డాక్టర్ శారధ అద్యక్షతన వ్యాదులు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు,టిబి అవగాహణ కొరకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ....గ్రామాల్లో అస్పత్రి సిబ్బంది సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు టిబిపై అవగాహణ కల్పించడం,వాక్సిన్ వంటి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ వాంతమ్మ,సూఫర్‌వైజర్ వసంత కుమారి,షాహిన్ సుల్దానలతోపాటు ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ కళాశాలలో ఎంబీఏ ఎంసీఏలకు స్పాట్ అడ్మిషన్స్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 16 ప్రభాతవార్త :*

తెలంగాణ ఐసెట్ -2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, 2025-26 విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం, సుబేదారి, యూనివర్సిటీ పి.జి. కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో కొన్ని సీట్‌లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల17 నుండి 21వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో సీట్‌లు రాని అభ్యర్ధులు ఈ కళాశాలలో హాజరు కావచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తొర్రూరు వార్త

## అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ..

**-గ్రామపంచాయతీ అంగన్వాడీ భవనాలకు నిధులు మంజూరు**

**-భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్**

*మహాదేవపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం బేగులూర్ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ, రెండు అంగన్వాడి కేంద్రాలు ఎంజిఎన్ఆర్జిఈఎస్ నిధుల ద్వారా 36 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు కాంగ్రెస్ సీనియర్



నాయకులు కట్కం అశోక్ తెలిపారు. గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, రెండు అంగన్వాడి కేంద్రాలకు16 లక్షల రూపాయలు మంజూరి చేయించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు బెగుళూరు గ్రామస్తుల తరఫున కట్కం అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కట్కం అశోక్ మాట్లాడుతూ..మంథని ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని వారు అన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని వారు తెలిపారు. గ్రామ పెద్దలతో కలిసి గురువారం నూతన భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల సమ్మక్క, మాజీ ఎంపిటిసి చల్ల పద్మ, సీనియర్ నాయకులు ఆకుల రాజయ్య, ముల్కల పోచమల్లు, చల్ల తిరుపతి, బుర్రి శివరాజ్, పేర్ని గట్టుస్వామి, పంచాయతీ రాజ్ ఏఇ సతీష్, కార్యదర్శి దామోదర్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ వేటగాళ్ల ముందస్తు బైండోవర్..

**-రూ.50వేల పూచికత్తుతో బైండోవర్ చేసినట్లు వెల్లడి**

**-15మంది అనుమానస్పద వేటగాళ్లకు కౌన్సిలింగ్**

*మహాదేవపూర్(పలిమెల), అక్టోబర్ 16, ప్రభాతవార్త*

అటవీ జంతువుల కోసం ఉచ్చులు పెట్టే వేటగాళ్లను బైండోవర్ చేసిన పలిమెల పోలీసులుపలిమెల మండలం పరిధిలో గల లెంకలగడ్డ, పలిమెల, బోడాయిగూడెం, ముకునూరు గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు తమ పంట చేనుల చుట్టు అడవి జంతువుల కోసం కరెంట్ వైర్‌లను ఉచ్చులు బిగిస్తున్నారని తెలియగా గురువారం పలిమెల ఎస్సై జె. రమేష్ ఆయా గ్రామాలకు చెందిన అనుమానాస్పద 15 మందిని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అడవి జంతువులకు ఉచ్చులు పెట్టడం నేరమని, వాటి వలన మనుషులు కూడా గాయపడడం లేదా మరణించే ఆస్కారం ఉందని, ఎవరైనా పంట చేనుల చుట్టూ కరెంట్ వైర్ పెట్టిన,ఉచ్చులు పెట్టినా, పెట్టే వాళ్లకు సహకరించినా వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అడవి జంతువులను మాంసం కోసం వేటాడడం, వాటి మాంసం అమ్మటం, తినటం చట్టరీత్య నేరం కనుక అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. కౌన్సెలింగ్ అనంతరం వారందరిని పలిమెల తహసిల్దార్ ముందు హాజరు పరుచగా, తహసిల్దార్ వారందరికీ ఒక్కొక్కరికి యాభై వేల రూపాయలకు బైండ్ఓవర్ చేసినట్లు తెలిపారు.



## హెచ్ఐవి పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలని నల్లబెల్లి వైద్య అధికారి పిబి ఆచార్య, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ డిఆర్పి ఎండి ముస్తాక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం లింక్ వర్కర్ స్కీం



ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ఐవి పై అవగాహన ర్యాలీని వైద్య అధికారి ఆచార్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఐవి నాలుగు మార్గాల ద్వారానే వ్యాప్తి చెందుతుంది అసురక్షి త లైంగిక సంబంధాలు, కలుషితమైన రక్తమార్పిడి, కలుషితమైన సూదులు సిరంజీలు, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రులకు పుట్టే పిల్లలకు వ్యాపిస్తుందని అన్నారు. మరి ఏ పద్ధతుల ద్వారా హెచ్ఐవి వ్యాపించదు. హెచ్ఐవి వారిపట్ల వివక్షత చూపకుండా మనలో ఒకరిగా ఆదరించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన వివో మీటింగులో డిఆర్పి ముస్తాక్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎస్.టి.ఐ వ్యాప్తి, నివారణ మార్గాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ మిల్క్ వర్కర్ స్కీం ప్రతినిధులు సామల వీరన్న, జరుపుల లింగన్న, మురళి, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ఆమోదించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రకారం అసెంబ్లీలో చేసిన స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని అన్ని పార్టీల శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి నెలలు గడుస్తున్నా మోడీ ప్రభుత్వం బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించకుండా బీసీ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నదన్నారు . మోడీ నిరక్ష ్య వైఖరికి నిరసనగా సిపిఐ బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర



సమితిల పిలుపుమేరకు బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు చీకటి ప్రకాష్, మేడిపల్లి రాజు,జక్కుల కార్తీక్,దిండు భరత్ ,ఎండి సద్దాంలతో కలిసి నల్లబెల్లి మెయిన్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు సాధించేంత వరకు బీసీ కులాలన్నీ రాజకీయాలకతీతంగా ఉద్యమించాలన్నారు. ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతును ఇస్తున్నామన్నారు .ఈబందుకు వ్యాపార వాణిజ్య వర్గాలు, ఉద్యోగులు , మేధావులు, యువకులు సంపూర్ణంగా సహకరించి బీసీలకు రిజర్వేషన్లు దక్కడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బోర్లగూడెంలో ఘనంగా తీజ్ ముగింపు ఉత్సవాలు..

### -పాల్గొన్న తహశీల్దార్ దండు శ్రీనివాస్

మహాముత్తారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం, పెగడపల్లి గ్రామాలలో గురువారం బంజారాల తీజ్ పండుగఉత్సవాలు



ఘనంగా జరిగాయి. లంబాడి మహిళలు పురుషులు సంప్రదాయ నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో మహాముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్ సాంప్రదాయ నృత్యాలలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ..లంబాడి సాంప్రదాయ ప్రకారము పెళ్లి కానీ అమ్మాయిలు తొమ్మిది రోజులు తమ ఆరాధ్య దైవమైన దేవి జగదాంబ, సేవాలాల్ మహరాజ్‌లను పూజించి ప్రత్యేక భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు



నిర్వహించి ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టం అని ఈ సాంప్రదాయ నృత్యాలు గిరిజన సంప్రదాయాలకు కనువిప్పుగా ఉందని ఆయన అన్నారు. ఈ సాంప్రదాయం తర్వాత నుండి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్, మాలోత్ నవరామ్ నాయక్, బోర్లగూడెం గ్రామపంచాయతీ పాలన అధికారి రావుల సమ్మయ్య, తండా పెద్ద హట్కర్ శ్రీరామ్ నాయక్, భూక్యా రాంలాల్ నాయక్, సీతు నాయక్, గంట కొండారెడ్డి, బాలు నాయక్ గోపాల్, భాస్కర్, రవి, ధరంసింగ్ నాయక్, రాంసింగ్ నాయక్, తదితరులు అత్యధిక సంఖ్యలో మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## పత్తి అమ్మక ప్రాధాన్యతపై వీసీ ద్వారా వీక్షణ

మల్హర్‌రావు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

వ్యవసాయ కమీషనర్, వ్యవసాయ డైరెక్టర్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వానకాలంలో పంట నమోదు ప్రక్రియ, పత్తి అమ్మకానికి కాప్పస్ కాటన్ యాప్ యొకక



ప్రాధాన్యత, వినియోగం, సమగ్ర వ్యవసాయ యాంత్రీకరణ గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జే.బాపు, వ్యవసాయ సంచాలకులు రమేష్, మహదేవపూర్ ఏడిఎ శ్రీపాల్, మహదేవపూర్ ఉద్యానవన శాఖ అధికారులు, మార్కెటింగ్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, కొయ్యూరు రైతు వేదిక మల్హర్‌రావు మండలం నుండి కార్యక్రమాన్ని వీక్షించినట్లు తెలియజేశారు.




## బందును విజయవంతం చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవా

బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలనే డిమాండ్ తో ఈనెల 18వ తేదీన చేపడుతున్న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని ఎంసీపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న కోరారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారం ఎంసిపిఐయు, ఏఐసీటియు ల



ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి జరగాలంటే 42 శాతం రిజర్వేషన్స్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన తదుపరి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు. బీసీల పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, ఆ దిశగా జరుగుతున్న పోరాటాలలో భాగంగా ఈనెల 18 తేదీన జరిగే రాష్ట్ర బంద్ ను ఎం సిపిఐయు పార్టీ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ బందులో ఎంసిపిఐ యు, ఏఐసిటియు కార్మిక సంఘం ప్రత్యక్ష పోరాటాలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు సంపత్, కంకల శ్రీనివాస్ ,అంకిరెడ్డి వీరన్న, తండ శ్రీనివాస్, అంకిరెడ్డి రాంబాబు, ఎండి రహీం, కాకి సంతోష్, వాంకుడోత్ శ్రీను, పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బీసీ బంద్‌కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు.బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ, విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసి తొమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల ప్రతినిధులు నిన్నటి రోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ని కలిసి ఈనెల 18న జరిగే బందుకు మద్దతు తెలియజేయగా, రాష్ట్ర పార్టీ పిలుపు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు



నెక్కొండ మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈనెల 18న తలపెట్టిన బందులో బీసీలకు అండగా ఉండాలని రిజర్వేషన్ల అమలుకు బీసీ సంఘాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్యపు హామీలతో అబాసుపాలైన కాంగ్రెస్ ప్రభుత్వం

### -మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి

సంగెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అసత్యపు హామీలతో అబాసుపాలైన కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చిన బాకీ కార్డులను సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మండలంలోని గవిచర్ల షాపూరు, లోహిత, పెద్దతండా, రామచంద్రాపురం, ఆశాలపల్లి, కాపులకనపర్తి, కాట్రపల్లి, కుంటపల్లి గ్రామాల్లో ఇంటింటికి హామీల బాకీ కార్డులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, గూడ సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో పాటు అసాధ్యం కాని అదనపు 420 హామీలు ఇచ్చి ఇందులో ఏ ఒక్కటి హామీ నెరవేర్చకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన అబాసుపాలైందని, కాంగ్రెస్ పార్టీ హామీలతో మోసపోయామని ప్రజలు తెలుసుకొని కాంగ్రెస్ నాయకుల తీరుతో విస్తుచెందారని రాభోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలనే ఆకాంక్షతో తెలంగాణ ఓటర్లు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని అమలు చేసే వరకు రాష్ట్ర మంతట బిఆర్ఎస్ పార్టీ గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణి చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం కుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మండల ఆటో యూనియన్ కార్యదర్శి రావుల రమేష్, బండ రాజకుమార్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, నాయకులు పులుగూరి సాగర్‌రెడ్డి, దోపతి సమ్మయ్య యాదవ్, జక్క మల్లయ్య, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యంపట్ల అధిక ప్రాధాన్యత

**- వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, దీనిని దృష్టిపెట్టుకొని వైద్యసేవల విషయంలో వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం వైద్యసేవలకు సంబందించిన వివిధ అంశాల మీద పీహెచ్‌సిల వారీగా జిల్లా వైద్యఅధికారి, అన్ని పీహెచ్‌సి ల మెడికల్ అధికారులు, సూపరవైజర్‌లతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని....దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్యసేవల విషయంలో వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి లకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలలో అత్యాధునిక వైద్యపరికరాలు, యంత్రాలు ఉన్నాయన్నారు. అందుకు తగ్గట్టుగా డాక్టర్‌లు తమవిధులను నిర్వర్తించాలన్నారు. ప్రసవాలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని, క్లస్టర్ లెవల్ సమీక్షా సమావేశాలు నిర్వహించి పురోగతి సాధించాలన్నారు. మాతృ ఆరోగ్యం, పోషణ కార్యక్రమం(ఎంహెచ్ఎన్), క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు. స్ట్రోక్ నివారణ నియంత్రణ జాతీయ కార్యక్రమం (ఎన్‌పీసీడీసీఎస్), బాల ఆరోగ్యం, టీకా కార్యక్రమం, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఇపీ), వెక్టార్ బోర్న్ వ్యాధి నియంత్రణ కార్యక్రమం (ఎన్‌వీబీడీసీపీ), సీజనల్ వ్యాధులు తదితర కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ ప్రతీ పీహెచ్‌సి మెడికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్‌స్థాయి పర్యవేక్షణను మరింత బలపరచాలని, నివేదికల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచాలని, అన్నిఆరోగ్య సూచికలను సమయానికి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంపుపై దృష్టి సారించాలని, ప్రసవాలు జరపని వైద్యాధికారులపై శూన్య సహనం విధించాలని, అలాగే తీవ్ర, మధ్యస్థ పోషకాహార లోపం ఉన్న పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరిచిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గ్రామస్థాయిలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లా లో వైరల్, డెంగ్యూ జ్వరాలు ప్రబల కాకుండా తగుచర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వేను నవంబర్ 15వరకు కొనసాగించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ రీసెడెన్షియల్ విద్యాసంస్థలలో చదువుతున్న ప్రతీవిద్యార్థికి ఇచ్చిన హెల్త్‌కార్డులో ఉన్న పరీక్షలను నెలరోజులో పూర్తి చేయాలన్నారు .పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువుతోపాటు వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడలిసిన అవసరం మెడికల్ అధికారుల మీద ఉందని గమనించాలన్నారు.

# కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం

**కాంగ్రెస్ వి అన్ని మోసపూరితమే**

**బీసీలకు 42 శాతం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి**

**శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారీ**



**భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు చేసిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని, కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగడదామని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లో గల తన క్యాంపు కార్యాలయంలో మధుసూదనాచారి గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలంటే మరో ఉద్యమం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తూ అన్యాయం చేస్తుందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుండా, పార్లమెంటును స్తంభింపజేసే కార్యక్రమాలు చేపట్టకుండా వ్యవహరిస్తూ కావాలనే పబ్బం గడుపుతున్నట్లు తెలియజేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ బీసీల వ్యవహారం పట్ల ఎందుకు పట్టించుకోకపోవడం లేదో తెలియజేయాలన్నారు. ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం బీసీలను నయవంచన చేసే విధంగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ను కొట్టివేయడమే దానికి నిదర్శనం అన్నారు. బీసీలను మోసం చేసేందుకే ఆ పార్టీ చట్టపరంగా ముందుకు వెళ్లడం లేదని విమర్శించారు. ఈ విషయం ఇటీవలే వచ్చిన కోర్టు తీర్పులతో తేటతెల్లమైందని ఆయన చెప్పారు.

**తమిళనాడు తరహాలో ఈ ప్రభుత్వం ఎందుకు చేయలేదు: సిరికొండ**

తమిళనాడులో అవలంబించిన తరహాలో ఈ ప్రభుత్వం ఎందుకు ముందుకుపోలేదని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీలోని బీసీ ముఖ్య నూతలందరూ, తాను కలిసి తమిళనాడులో బీసీల పట్ల అవలంభించిన విధానాన్ని అధ్యయనం చేసి రావడం జరిగిందన్నారు. అక్కడి ముఖ్య నాయకులు, అధికారులతో చర్చించి, వారు అనుసరించిన విధానం తెలుసుకొని రావడం జరిగిందన్నారు. ఢిల్లీ స్థాయిలో తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడమే బీసీల సమస్యకు పరిష్కారమని, ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అయినప్పటికీ పట్టించు కోలేదన్నారు. గతంలో తమిళనాడులో బీసీ రిజర్వేషన్లపై అప్పటి సీఎం జయలలిత అన్ని పార్టీలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారందరితో అప్పట్లో ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చిందని, రిజర్వేషన్లు ఇస్తేనే ఇక్కడి నుండి వెళ్తామని భీష్మించుకుని కూర్చుని పట్టుబట్టి 9వ షెడ్యూల్లో చేర్పించడం జరిగిందని తెలియజేశారు. శాసనమండలి, శాసనసభలో ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు జరగాలంటే ఢిల్లీ స్థాయిలో చేయాలని సూచనలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అందుకే భిన్నంగా వ్యవహరించి బీసీలను నయవంచనకు గురి చేస్తుందని, నమ్మకద్రోహం చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి విమర్శించారు.

**బీసీలకు న్యాయం జరగాలంటే పోరాటం తప్పదు**

బీసీలకు తగిన న్యాయం జరగాలంటే పోరాటం తప్పదని మధుసూదనాచారి అన్నారు. బీసీ జేఏసీల ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించే బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని బందును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో మేమెంతో మాకంత రిజర్వేషన్లు కావాలి అనే నినాదంతో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పిలుపునిచ్చారు.

# ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్స్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 16 ప్రభాతవార్త :**

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్‌సెల్ ఆధ్వర్యంలో నిర్మాన్ ఆర్గనైజేషన్ వారి టైఅప్ కుదుకున్న మైక్రోసాఫ్ట్ ఈ వై కండక్ట్ చేసిన ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ పాస్పోర్ట్ మీద జరిగిన నాలుగు మాడ్యూల్స్‌లో జనరల్, స్కిల్స్ సెక్షన్లలో విజయం సాధించి మైక్రోసాఫ్ కి సంబంధించిన సర్టిఫికెట్లను పొందారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ ఎంసీఏ విద్యార్థులు మొత్తం 17మందికి ఈ సర్టిఫికెట్లు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి



డాక్టర్ ఎల్. జితేందర్ , సభ్యులు అజ్మీర రాజేష్ పాల్గొన్నారు.

# ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు వచ్చేలా కృషిచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త :**



దశలవారీగా నిర్మాణాలు అవుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు వచ్చేలా అధికారులు కృషిచేసి వారికి ఆర్థిక ఆసరా కలిగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మీద హౌసింగ్ పీడీ, మండలస్పెషల్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దశలవారీగా నిర్మాణాలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలను త్వరగా ఆన్లైన్‌లో నమోదు చేసి లబ్ధిదారులకు బిల్లులు వచ్చేలా అధికారులు కృషిచేసి వారికి ఆర్థిక ఆసరా కలిగించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో మరుగు దొడ్లు నిర్మించుటకు లబ్ధిదారులకి వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు. డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు బ్రిక్, సిమెంట్, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకి రుణలని అందించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామస్థాయిలో పరిశీలన అధికారులని నియమించి మరోసారి ఆ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు.

# కెజిబివిని తనిఖీ చేసిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని కురవి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కిచెన్‌షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీరూమ్స్, తరగతి గదులు, స్టోర్‌గది, పరిసరాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వారి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ డిజిటల్ తరగతుల ద్వారా ప్రతి సబ్జెకుట్ట మీద పిల్లల విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని అందుకు అనుగుణంగా సంబందిత టీచర్‌లు, పిల్లల హాజరుశాతం పెంచాలని సూచించారు. మెనూ ప్రకారం డైట్ పాటించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం పిల్లల హెల్త్ ప్రొఫైల్‌ను మెయింటెన్స్ చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వసతిగృహాల పరిసరాల్లో శానిటేషన్ నిర్వహించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్‌లపై నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి, సిబ్బంది ఉన్నారు.

# నేడు కేయు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ల సమావేశం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 16 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్‌ల సమావేశం ఈనెల 17 శుక్రవారం ఉదయం 10గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహిస్తునట్టు, జాతీయ సేవాపథకం సమన్వయ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్‌ల సమావేశం అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, మై భారత్ పోర్టల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్ వ్యవహరిస్తారని, అతిథులుగా డాక్టర్ ఎం.రామ్ బాబు, డాక్టర్ జంబు, ఎం.అనిల్, ప్రసన్నకుమార్ హాజరవుతారని తెలిపారు.